విశాలాంధ్ర
పార్వతీపురం మన్యం

విశాలాంధ్ర
అల్లూరి సీతారామరాజు
మంగళవారం 29, జూలై 2025

పిజిఆర్ఎస్ అర్జీలకు పరిష్కారం చూపాలి

కలెక్టర్ శ్యాంప్రసాద్

విశాలాంధ్ర-పార్వతీపురం: ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) ద్వారా అందిన అర్జీలకు పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులకు హితవు పలికారు. సమస్య పరిష్కారంతో అర్జీదారులకు మేలు జరిగి సంతృప్తి చెందాలని, ఆదిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పీజీఆర్ఎస్ కార్యక్రమం సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది.జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్. శోబిక, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, కెఆర్ఆర్సీ ప్రత్యేక ఉప కలెక్టర్ డా. పి.ధర్మచంద్రారెడ్డి, డీ.ఆర్.డి. ఏ పథక సంచాలకులు ఎం.సుధారాణి భాగస్వామ్యమై వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 122 మంది అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించి సమస్యలను సావధానంగా విన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను చిత్తశుద్ధితో 48 గంటల్లోగా పరిష్కరించాలన్నారు. అర్జీల పరిష్కారం నాణ్యత కలిగి ఉండాలని ఉద్బోదించారు. ప్రతి కార్యాలయంలో నోడల్ అధికారి ఉండేలా ఆదేశించామని, ఆదిశగా అర్జీలు పెండింగ్ లేకుండా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఘాట్ రోడ్లో వాహనాలను గేర్ లో నడపాలి

సెల్ఫ్ ఆపేసి ప్రమాదాలకు గురికావద్దు

విశాలాంధ్ర-సీతంపేట: మండలంలో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఘాట్ రోడు లో వాహనదారులు గేర్ లోనే వాహనాలను నడపాలని, కొండల పైనుంచి దిగువ కొచ్చేవారు ఎక్కువమంది గేర్ ఆఫ్ వేసి వాహనాలు నడపడం వలన ప్రమాదాలు జరిగి అనేకమంది మృత్యువాత పడుతున్నారని ఇటువంటి ప్రమాదాలు జరగకుండా వాహనదారులు జాగ్రత్తలు తీసుకోవాలని సీతంపేట సబ్ ఇన్స్పెక్టర్ అమ్మనరావు తెలిపారు. సోమవారం సీతంపేట మండల కేంద్రంలో ఆటో యజమానులు మరియు ద్విచక్ర వాహనదారులు, ఇతర వాహనాల యజమానులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేసి ప్రమాదాలు నివారణకు తగు సూచనలు ఇవ్వటం జరిగిందని తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా చంద్రబాబు నాయుడు పాలన

ఆగస్టు 15 నాటికి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

మంత్రి గుమ్మడి సంధ్యారాణి

విశాలాంధ్ర-పాచిపెంట: రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమమే ఎజెండాగా పనిచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడే నని రాష్ట్ర శ్రీ సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు గుమ్మడి సంధ్యారాణి అన్నారు. మండల కేంద్రమైన పాచి పెంట గ్రామంలో గల ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో సోమవారం ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా వెనకబడి ఉన్న హామీలను నెరవేర్చే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని కొనియాడారు. వెయ్యి రూపాయలు పింఛన్ పెంచేందుకు నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఐదేళ్లు పట్టితే మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుగా వృద్ధులకు వితంతువులకు 4000 రూపాయల పింఛన్ దివ్యాంగులకు 6000 రూపాయలు పింఛన్ దీర్ఘకాలిక రోగులకు 10000 రూపాయలు పెన్షన్ మంచం పట్టిన రోగులకు 15000 రూపాయలు పెన్షన్ పెంచి దేశానికే గర్వకారణంగా నిలిచారని అన్నారు చంద్రబాబు నాయుడు పరిపాలన చూసిన ప్రజలు ఆయన పథకాల అమలు చేస్తారని నమ్మకంతో నూట అరవై నాలుగు సీట్లు ఇచ్చి ప్రతిపక్షానికి ప్రతిపక్ష హోదా లేకుండా 11 సీట్లు మాత్రమే ఇచ్చారని అన్నారు. అధికారంలో ఉండగా ప్యాలస్కే పరిమితమైన నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్ నాయకత్వంలోని వైయస్సార్ నాయకులు గ్రామాలలో తిరుగుతూ కల్లబొల్లి కబుర్లతో కాలక్షేపం చేస్తున్నారని అన్నారు. వైసిపి నాయకులు మీ గ్రామా లకు వచ్చి కల్లబొల్లి కబుర్లు చెబితే చక్కా పట్టుకొని నిలదీయాలని అన్నారు. ఎలాంటి ప్రభుత్వం ఇలాంటి ముఖ్యమంత్రి మాకే కావాలని నిలదీయాలని అన్నారు. సూపర్ సిక్స్ హామీలలో భాగంగా అన్ని హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. పింఛన్లు పంపిణీ ఉచిత గ్యాస్ పంపిణీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రైతు భరోసా తల్లికి వందనం వంటి అన్ని కార్యక్రమాలను ఏడాదిలోపే 90 శాతం హామీలను పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దేనని అన్నారు మంత్రి సంధ్యారాణి అన్నారు. సూపర్ పాలనలో తొలి అడుగు 4.1 కార్యక్రమంలో భాగంగా ముగింపు రోజున మండల కేంద్రమైన పార్టీ పంటలు భారీ బహిరంగ సమా వేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి సంధ్యారాణికి హరిజన వీధి మొదలుకొని ఆర్టీసీ కాంప్లెక్స్ చివరివరకు ప్రజలు కార్యకర్తలు నాయకులు డప్పు వాయిద్యాలు బాలసంచ మధ్య ఘనంగా ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్రమానికి వచ్చిన ధ్యాన సందోహాన్ని చూసి మంత్రి సంధ్యారాణి తబ్బి లయ్యారు నాపై నమ్మకం ఉంచి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించిన నా అక్క చెల్లెళ్లకు ఆడపడుచులకు తల్లులకు సరస్సు వంచి నమస్కారం చేస్తున్నానని అన్నారు. అడుగడుగునా హారతులు పూల జల్లులు మహిళా మణులు కేరింతలు కార్యకర్తలు ఆనందోత్సవాలు చూసిన సంధ్యారాణి భావుద్వేగంతో ప్రసంగించారు ఎంతటి ఆదరాభిమానాలు కనపరిచిన పాచిపెంట ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు మీరు చూపించిన ఆదరాభిమానాలే నన్ను మంత్రి స్థాయికి చేర్చాయని తెలిపారు ప్రతి ఒక్కరూ ఆదరాభిమానాలు చూస్తుంటే చెప్పలేనంత సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గూడెం యుగంధర్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ముఖి సూర్యనారాయణ పాచి పెంట ఎంపీటీసీ పల్లేడ ఉమామహేశ్వరరావు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మతల బలరాం మండల పార్టీ ఉపాధ్యక్షులు కొత్తల పోలు నాయుడు, కోరిపల్లి సురేష్ యూత్ అధ్యక్షులు చల్లా కనక బాబు పాచిపెంట సర్పంచ్ సంతోషి మాజీ జడ్పీ వైస్ చైర్మన్ పిన్నింటి ఈశ్వరరావు ఏఎంసి డరెక్టర్ నరసింగరావు ,మెహర్ బాబా ,పందు ఎంపీడీవో బివిజే పాత్ర తహసిల్దార్ డి రవి తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యలో నూతన సంస్కరణలు

విశాలాంధ్ర-బెలగాం: ఇంటర్ విద్యలో ఈ విద్యా సంవత్సరం కొత్తగా తీసుకొచ్చిన సంస్కరణలపై సోమవారం పార్వతీపురం మన్యం జిల్లాలో గల అన్ని యాజమాన్యాల జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లకు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి (డిఐఈఓ) వై. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. సిలబస్ మార్పు, సబ్జెక్టుల కలయిక (కాంబినేషన్) ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రశ్నాపత్రంలో మార్పులను వివిధ కళాశాలల ప్రిన్సిపాల్ లకు డిఐఈఓ వివరించారు. మేథ్స్%-%ఎ, మేథ్స్-బి సబ్జెక్టులను విలీనం చేసి మేథ్స్ ఒకే సబ్జెక్టు గానూ, బోటనీ మరియు జువాలజీ సబ్జెక్టులను విలీనం చేసి బయాలజీ సబ్జెక్టు గాను ఈ ఏడాది మొదటి సంవత్సరం విద్యార్థులకు అమలు చెయ్యడం జరుగుతుందని ద్వితీయ సంవత్సరం గ్రూపులకు సిలబస్ లో మార్పు గానీ, సబ్జెక్టుల విలీనం గాని, ప్రశ్నాపత్రంలో మార్పు గాని ఈ విద్యాసంవత్సరంలో చోటు చేసుకోలేదని, 2026-27 విద్యా సంవత్సరంలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పైమార్పులు ఉంటాయని తెలియజేశారు. ఎన్.సి.ఈ.ఆర్.టి సిలబస్ ప్రకారం మొదటి సంవత్సరంలో నూతన పాఠ్యపుస్తకాలను ప్రవేశపెట్టడం జరిగిందని ఆ సిలబస్ ఆధారంగానే ఈ ఏడాది నుండి జరిగే పరీక్షల ప్రశ్నాపత్రాల తయారీ జరుగుతుందని, అందుకు అనుగుణంగా విద్యార్థులను సంసిద్ధులుగా తీర్చిదిద్దాలని డిఐఈఓ సూచించారు. మారిన పాఠ్యపుస్తకాలపై అధ్యాపకులు అధ్యయనం చేసి విద్యార్థులకు సక్రమమైన బోధన జరిగేలా కృషి చేయాలని కోరారు. పై విషయాలను అందరికీ అర్థమయ్యే విధంగా సవివరంగా పార్వతీపురం కళాశాల ప్రిన్సిపాల్ ఆకుల రాజు ప్రెజెంటేషన్ రూపంలో వివరించారు. విద్యార్థులు తల్లిదండ్రులు, సిలబస్ మార్పు, సబ్జెక్టుల కలయిక (కాంబినేషన్) ప్రశ్నాపత్రంలో మార్పులకు సంబంధించిన ఏవైనా అనుమానాలు ఉంటే సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్ ని సంప్రదించి నివృత్తి చేసుకోవాలని డిఐఈఓ నాగేశ్వరరావు సూచించారు.

నానో యూరియా,డిఏపీతో

రైతుకు అధిక దిగుబడి: కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం: యూరియా, డిఏపీకి బదులుగా నూతన సాంకేతిక పరిజ్ఞానం కలిగిన నానో యూరియా, నానో డిఏపీని వాడాలని కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ రైతులకు సూచించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో నానో యూరియా, నానో డిఏపీ విక్రయిస్తున్న కౌంటరును కలెక్టర్ ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ నానో టెక్నాలజీతో తయారైన యూరియా, డిఏపీని వాడటం వల్ల రైతులకు ఆర్థికభారం తగ్గి, మొక్కకు కావలసిన పోషకాలు లభిస్తాయని తెలిపారు. అంతేకాకుండా వరిలో రైతుకు అధికదిగుబడి లభిస్తుందని, తద్వారా అధిక ఆదాయం లభించనుందన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి కె.రాబర్ట్ పాల్, కోరమాండల్, తదితరులు పాల్గొన్నారు.

స్కూళ్లు, కాలేజీలు సంఖ్యకు మించి విద్యార్థులను ఎక్కించి నడుపుతున్న వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలి

నిబంధనలు పాటించని వాహనాలను సీజ్ చేయాలి

విశాలాంధ్ర-బెలగాం: స్కూల్స్, కాలేజీలు సంఖ్యకు మించి విద్యార్థులను ఎక్కించి నడుపుతున్న వాహనాల పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రవికుమార్ అన్నారు.ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా స్కూల్స్ మరియు కాలేజీలు సంఖ్యకు మించి విద్యార్థులను ఎక్కించి నడుపుతున్న వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, నిబంధనలు పాటించని వాహనాలను సీజ్ చేయాలని కోరారు. చాలా వాహనాలలో పరిమితికి మించి విద్యార్థులని ఎక్కిస్తున్నారని, దీని వలన విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. గత ఏడాది మద్యం సేవించి విద్యార్థులు ఎక్కిన వాహనాలు నడపడం వలన చాలా ప్రమాదాలు జరిగాయన్నారు.బస్సుల ఫిట్నెస్ లపై పూర్తిస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని కోరారు. మద్యం సేవించి వాహనాల నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రమాదాల నివారించేందుకు ప్రత్యేక డ్రైవులు ఏర్పాటుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి హరికృష్ణ, చరణ్, సురేంద్ర పాల్గొన్నారు.

ఐటీడీఏ గ్రీవెన్స్ కు 24 వినతులు

విశాలాంధ్ర-సీతంపేట: ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఐటీడీఏలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజలు తమ సమస్యలపై వినతి పత్రాలను సమర్పించారు. మొత్తం 24 మంది వినతి పత్రాలను సమర్పించారు. సీతంపేట మండలం తుంబలి గ్రామానికి చెందిన కొండలరావు తుంబలి కాలనీకు 9 కరెంటు స్తంభాలు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు,కుంబిడి ఇచ్చాపురం గ్రామానికి చెందిన మండంగి బాలకృష్ణ ఫారెస్ట్ ల్యాండ్ ను రీ సర్వే చేయాలని వినతిపత్రం సమర్పించారు,భామిని మండలం సింగిడి గ్రామానికి చెందిన కె.సూర్యవర్మ తనకు శాశ్వత ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించారు.పాతపట్నం మండలం కోదూరు గ్రామానికి చెందిన మాలువ సోమేశ్వరరావు పవర్ టిల్లర్ మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు.వీరఘట్టం మండలం ఎలిసిపురం గ్రామానికి చెందిన బిడ్డిక గౌతమి సిహెచ్ డబ్ల్యు గా నియమించాలని వినతిపత్రం సమర్పించారు. కోదుల వీరఘట్టం గ్రామానికి చెందిన త్రినాధరావు తన ఇద్దరు పిల్లలకు తల్లికి వందనం పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించారు. పెద్ద పల్లకి గ్రామానికి చెందిన గేదెల జనార్ధనరావు తమ గ్రామానికి మినీ అంగన్వాడి కేంద్రం మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. కుసుమూరు గ్రామానికి చెందిన గేదెల రవి తనకు కుట్టుమిషన్ ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు.చీడిమానుగూడ గ్రామానికి చెందిన నరేష్ గ్రామానికి వరద గోడ మంజూరు చేయాలని ప్రతిపత్రం సమర్పించారు.మణిగ గ్రామానికి చెందిన గజపతి పీఎం జన్ మాన్ ద్వారా కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. పెద్ద సంకిలి గ్రామానికి చెందిన నేతాజీ అటవీ పట్టా మంజూరు చేయాలని మృతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏపీవో జి.చిన్నబాబు, ఈఈ కుమార్, డిప్యూటీ డీఈవో రామ్మోహన్రావు, ఉపాధి హామీ ఏపిడి శ్రీహరిరావు, వెలుగు ఏపిడి సన్యాసిరావు, పీహెచ్ఓ గణేష్, ఏఎంవో కోటిబాబు, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బంగారు కుటుంబాలను దత్తతకు

మార్గదర్శులు ముందుకు రావాలి

కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు: బంగారు కుటుంబాలను దత్తతకు , మార్గదర్శులు స్వచ్ఛందంగా ముందుకు రావాలిలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరెట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి4 (పబ్లిక్, ప్రవేట్, పీపుల్, పాట్నర్ షిప్) వినూత్న కార్యాక్రమాన్ని మార్చిలో ప్రారంభించడం జరిగిందన్నారు. 9 మార్చి 2025 నుండి 25వ తేదీ వరకు సర్వే నిర్వహించామని వివరించారు. జిల్లాలో ఉన్న 352 సచివాలయాల్లో 144 సచివాలయాల్లో 92,683 బంగారు కుటుంబాలలో 3,13,041 కుటుంబ సభ్యులను గుర్తించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. గుర్తించిన కుటుంబాలకు ఆర్థికంగా, సామజికంగా అందుకోవడానికి దాతలు ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. దత్తత కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఒక కుటుంబాన్ని దత్తత చేసుకున్నారు. పాడేరు మండలం ఐనాడ గ్రామానికి చెందిన రైతు కూలీ అయిన మానస తండ్రి సాంబశివ కుటుంబాన్ని దత్తత తీసుకున్నారు. మానస నీట్ పరీక్షలు వ్రాసినా ర్యాంకు రాకపోవడంతో తన తండ్రి చదివించలేడని నిరాశకు గురైంది. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులు గమనించిన జిల్లా కలెక్టర్ దాత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా మానస మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మా కుటుంబానికి బంగారు కుటుంబంగా దత్తత తీసుకోవడం సంతోషంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె.అభిషేక్ గౌడ మాట్లాడుతూ మార్గదర్శకులు స్వచ్ఛందంగా ముందుకురావాలన్నారు. తాను గుత్తులపుట్టు నుండి ఒక కుటుంబానికి దత్తత తీసుకోవడం జరిగిందని, ఈ దత్తత 10మంది మార్గదర్శులు ముందుకి తీసుకోని ముందుకు రావడానికి ఉయోగపడుతుందన్నారు. పాడేరు సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్ పాతిమా కుటుంబానికి దత్తత తీసుకున్నారని కలెక్టర్ గుర్తు చేశారు. ఈ మీడియా సమావేశంలో ట్రైని కలెక్టర్ సాహిత్, ఉప కలెక్టర్ ఎం.ఎస్. లోకేశ్వరరావు, సిపిఓ వివిఎల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గోమంగి, ఉప్ప కేంద్రాలుగా ప్రత్యేక మండలాలు ఏర్పాటుచేయాలి

డా, తడబరికి సురేష్ డిమాండ్

విశాలాంధ్ర-పెదబయలు: అరకు నియోజకవర్గం గల గోమంగిని, ఉప్పని కేంద్రాలుగా ప్రత్యేక మండలాలను ఏర్పాటు చేయాలని వైస్సార్సీపీ అల్లూరి సీతారామరాజు జిల్లా సోషల్ మీడియా మాజీ అధ్యక్షులు డాక్టర్ తేడాబారికి సురేష్ కుమార్ కోరారు. సోమవారం స్థానిక విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 23 గ్రామ పంచాయతీలను కలిపి గోమంగిలో మండల కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు.1983లో అప్పటి ప్రభుత్వం మండలాలు ఏర్పాటు చేసిందని, పెద బయలు మండలం గోమంగికి రోడ్డులేని కారణంగా ఒడిశాకు అనుకుని ఉన్న పెదబయలును మండల కేంద్రంగా ఏర్పాటు చేశారన్నారు. గోమంగి కేంద్రంగా మండలం ఏర్పాటు చేస్తే 17 గ్రామ పంచాయతీలకు అనుకూలంగా ఉంటుందన్నారు. గోమంగి కేంద్రంగా మండలం ఏర్పాటు చేయాలని 1998 నుంచి గోమంగి మండల సాధన సమితి ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తున్నట్టు చెప్పారు. శివారు గ్రామాలకు పెదబయలు మండల కేంద్రం 45 నుంచి 50 కిలోమీటర్ల దూరంలో ఉందని ఏ పనికి వెళ్లాలన్నా ప్రజలు నిత్యం అవస్థలు పడుతు న్నారని చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వం జిల్లాలు, మండలాల విస్తరణకు సుముఖంగా ఉన్నందున గోమంగి కేంద్రంగా మండలం ఏర్పాటు చేయాలని,అలాగే హుకుంపేట మండలం ఉప్ప ను కేంద్రం గా చేసుకుని మండలం గా ప్రకటించాలని కోరారు. సుమారుగా 15 పంచాయతీలు ఉప్పకు అనుకోని ఉంటుందని, అనంతగిరి మండలం 6 పంచాయతీలు కూడా అనుకుని ఉందని తెలియజేసారు. కాబట్టి పరిపాలన సౌలభ్యం కోసం ఉప్పను మండలం కేంద్రంగా చేయాలనీ వైస్సార్సీపీ అల్లూరి సీతారామరాజు జిల్లా సోషల్ మీడియా మాజీ అధ్యక్షులు, డాక్టర్ వైయస్సార్ టియస్సార్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ & చైర్మన్ డాక్టర్ తెడాబారికి సురేష్ కుమార్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

రాయితీ వరి విత్తనాలు మళ్లీ అందించాలి

మండల సిపిఐ కార్యదర్శి ఉల్లి సూరిబాబు

విశాలాంధ్ర-కొయ్యూరు: వేసిన విత్తనాలు వాతావరణం అనుకూలించక పూర్తిస్థాయిలో వరి నారుమడులు సక్రమంగా మొలకెత్తలేదని, దీంతో మండల గిరిజన రైతులకు మరోసారి సబ్సిడీ వరి విత్తనాలు సరఫరా చేసి పూర్తిస్థాయిలో వరి సాగుకు సహకరించాలని మండల సిపిఐ పార్టీ కార్యదర్శి ఉల్లిసూరిబాబు డిమాండ్ చేశారు. వరి నారుమడులు గతంలోవేసినప్ప టినుండి వాతావరణం అనుకూలించకపోవడంతో కొన్నిచోట్ల నీరు లేక పూర్తిస్థాయిలో మొలకెత్తక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం వర్షాలు సమృద్ధిగా కురవడంతో రిజర్వాయర్లో చెరువుల్లో నీరు చేరినప్పటికీ వరి నారు లేక రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మండల వ్యవసాయ అధికారులు తక్షణమే స్పందించి రాయితీపై సకాలంలో వరి విత్తనాలు రైతులకు అందజేసినట్లయితే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. లేకుంటే మండల వ్యాప్తంగా చాలావరకు ఈ ఏడాది వరి పంట అనేది ఉండదని దీంతో ఈ వరి పంటపై ఆధారపడిన గిరిజన, గిరిజనేతర రైతాంగం తీవ్రంగా నష్టపోవాల్సి ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

చంప పట్టి వంతెన నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరు : టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: చంప పట్టి వంతెన నిర్మాణం కొరకు కూటమి ప్రభుత్వం ఐదు కోట్లు మంజూరు చేసిందని మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు అన్నారు. సోమవారం కొట్టుకుపోయిన చంప పట్టి వంతెనను టిడిపి శ్రేణులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం గిరిజనులకు ఓట్ల కోసం మభ్యపెట్టి హటావుటిన శిలపలకలు ఏర్పాటుచేసి గిరిజనులకు మోసం చేసిందనివిమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో గిరిజనుల సమస్యలు తీర్చేందుకు వంతెన నిర్మాణానికి ఐదు కోట్లు మంజూరు చేసిందని చెప్పారు. నిధులు మంజూరుకు కృషిచేసిన రాష్ట్ర గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, రాష్ట్ర జీసిసి చైర్మన్ కిడారి. శ్రావణ్ కుమార్, విజయనగరం రీజినల్ ఆర్టీసీ చైర్మన్ దున్నదొరకు గ్రామాల గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి శ్రేణులు అరకు పార్లమెంట్ టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి స్వామి, తెలుగుదేశం పార్టీ మండల మాజీ అధ్యక్షులు సుబ్బారావు, భాస్కర్ రావు, రవి, ఆయా గ్రామాల గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

ఆగష్టు 2 నుండి ఆకాంక్ష హాట్ : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : సంపూర్ణత అభియాన్ సమ్మాన్ సమారో కార్యక్రమంలో భాగంగా ఆగష్టు 2 నుండి ఆకాంక్ష హాట్ కార్యక్రమాన్ని నిర్వహింస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరెట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె.అభిషేక్ గౌడతో కలసి మాట్లాడుతూ యాస్పిరేషన్ జిల్లాగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఎంపిక కావడం సంతోషంగా ఉందని కలెక్టర్ ఆనందం వ్యక్తం చేశారు.రంపచోడవరం డివిజన్లో గంగవరం, మారేడుబిల్లి, మైలవరం ఒక యాస్పిరేషన్ గా గుర్తించడం జరిగిందన్నారు. ఇందులో హెల్త్ అండ్ న్యూట్రిషన్, వ్యవసాయం, విద్య, మోడల్ స్కూల్, సోషల్ డెవలప్మెంట్ అనే 6 అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. నీతి అయోగ్ క్రింద జిల్లాకు రూ: 10కోట్లు ఇన్సెంటివ్ ఇవ్వడం జరిగిందన్నారు. కాఫీ పంట ఇతర ఉద్యాన పంటలను మేడిన్ అరుకుగా బ్రాండ్ తీసుకురావడంతో గిరిజన రైతులకు మంచి ఆదాయం లభిస్తుందని అన్నారు. రహదారులు, భవన నిర్మాణాలు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ విసి హాలు నుండి గిరిజన సంక్షేమ శాఖ, రహదారులు భవనాల శాఖల ఇంజనీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. సెప్టెంబర్ మాసాంతానికి పనులు పూర్తి చేస్తామన్నారు. పిఎం జన్మన్ పనుల పురోగతి వివరించారు. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు, అంగన్వాడీ భవనాలు, పి ఎం జన్మన్ పథకంలో మంజూరు చేసిన పనులు, సిసిడిపిలో చేపట్టిన పనుల పురోగతి రహదారులు భవనాల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనులపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ పాడేరు ఐటిడి ఏ ఇంచార్జి పి ఓ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, రంపచోడవరం పి ఓ కె. సింహచలం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల డిమాండ్లతో కూడిన పోస్టర్ల ఆవిష్కరణ



విశాలాంధ్ర-సీలేరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖకు సంబంధించిన ఏపీ జెన్కో, ఏపీ ట్రాన్స్కో, మూడు డిస్కంలు అనగా ఏపీఈపీడిసిఎల్, ఏపీసిపీడిసిఎల్, ఏపీఎస్పిడిసిఎల్ మొదలైన విద్యుత్ సంస్థల్లో గత 30 ఏళ్లకు పైబడి సుమారు 26వేల మందికి పైగా ఉన్న మ్యాన్ పవర్, పీస్ రేటు విధానాల్లో పనిచేస్తున్న విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు వచ్చే నెల ఆగస్టు 7న యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర నాయకత్వం 'ఛలో విజయవాడ కార్యక్రమానికి పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా సోమవారం సీలేరు ఏపీ జెన్కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సివిల్ డివిజన్ వన్ వారి కార్యాలయం వద్ద సీలేరు బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల డిమాండ్లతో కూడిన వాల్ పోస్టర్లను స్థానిక యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్, సిఐటియు బ్రాంచ్ ప్రెసిడెంట్ బి.లక్ష్మణ రావు, బ్రాంచ్ సెక్రెటరీ టి.విష్ణుకుమార్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ న్యాయపరమైన హక్కుల సాధనకై ఆగస్టు 7వ తేదీన రాష్ట్ర నాయకత్వం చేపట్టిన ఛలో విజయవాడ కార్యక్రమంలో మన అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా ఉన్న జెన్కో ట్రాన్స్కో విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులందరూ కూడా భాగస్వాములై వేలాది సంఖ్యలో విద్యుత్ సౌధ ముట్టడికి తరలివచ్చి ఆ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

గిరిజనుడి పేరుతో గిరిజనేతరుడు బహుళ అంతస్తు నిర్మాణం

రెవెన్యూ, పంచాయితీ అధికారులకు బురిడీ కొట్టిస్తున్న అతగాడు

విశాలాంధ్ర-పాడేరు : పాడేరు జిల్లా కేంద్రంలో రోజు రోజుకు గిరిజనుల (బినామీ) పేర్లతో గిరిజనేతరులు బహుళ అంతస్తులు నిర్మాణాలు యథేచ్ఛగా నిర్మిస్తునే ఉన్నారు. దర్జాగా గిరిజన ప్రాంతంలో జీవనం కొనసాగిస్తున్నారు. వీరికి కొంతమంది గిరిజన రాజకీయ నాయకులు, గిరిజన ఉద్యోగస్తులు, చోటమోట పలుకుబడి కలిగిన గిరిజనులు వత్తాసు పలుకుతుండడం కొసమెరుపు. అటువంటి గిరిజన ద్రోహులను వారి బుట్టలో వేసుకొని నిర్మాణాలు చేపడుతున్నారు. ఇదంతా పక్కా బినామీ అని రెవెన్యూ, పంచాయతీ అధికారులకు తెలిసినా పట్టించుకున్న పాపాన పోవడం లేదు. అడిగితే ఏదో నామమాత్రాన బినామీదారుడు నేనే కట్టించుకుంటున్నానని .ఇది నా పేరునే ఉంది.. అంటూ ముందుకు రావడం మాకెందుకో గోలా మాకు పైసల్ సమర్పయామి అంటూ గాలికి వదిలేస్తున్నారు. బినామీ దారుడు యొక్క గత ఆర్థిక స్థితి గతులు అడిగే ప్రయత్నం లేదు. అటువంటి గిరిజనులను (బినామీ) గుర్తించి ప్రభుత్వ పరంగా వారికి వస్తున్న రాయితీలను రద్దు చేస్తే దారికి వస్తారు.వణుకు పుట్టుతాయ్, అదేమి కాదని గిరిజనుల హక్కులు చట్టాలను కాపాడాల్సిన అధికారులు బురిడీ కొట్టించే గిరిజనేతరుల వెనకేసుకొని రావడం వెనక అంతర్యం ఏమిటో అర్థం కాని ప్రశ్నగా మిగిలిపోతుంది. సరిగ్గా ఇలాంటి సంఘటన పాడేరు మండలం కొత్త పాడేరు గ్రామానికి వెళ్ళే దారి సాయిబాబా గుడి ఎదురుగా ఓ గిరిజనేతరుడు గిరిజనుడి పేరు మీద దర్జాగా నిర్మాణం చేపడుతున్నారు. దీన్ని పలు వార్త పత్రికలకు బినామీ పేర్లు తో నిర్మాణాలు అంటూ ప్రచురించింది ఎట్టకేలకు నిలుపుదల చేయదానికి వెళ్ళిన పంచాయతీ అధికారులను ఇది గిరిజనుడు పేరు మీదే నిర్మాణం కొనసాగుతుందనీ,ఈ స్థలం పట్ట కలిగిన స్థలమని, అధికారులకు వెనక్కి పంపిన సంఘటన వెలుగు చూసింది . బినామీ వ్యవస్థ ను అరికట్టాలని పలు ప్రజా సంఘ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనులే 1/ 70 భూ బదలింపు చట్టాన్ని తుంగలో తొక్కుతున్నారనీ, ఇందుకు నిదర్శనమం కొత్త పాడేరు గ్రామానికి చెందిన సంఘటనే అని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు బినామీ పేర్లతో గిరిజనేతరులు నిర్మాణాలు చేపట్టిన వాటన్నిటిని గుర్తించి గిరిజనేతరులకు ఎల్ టి ఆర్ కేసులు నమోదు చేసి బినామీలుగా ఉన్న గిరిజనులను ప్రభుత్వ పరంగా ఉన్న రాయితీలన్నీ తొలగించాలని గిరిజన మేధావులు గిరిజన సంఘాలు గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు. రెవిన్యూ అధికారులు చర్యలు చేపడతారో లేదో వేచి చూద్దాం.

కళాకారుల బకాయి సొమ్ము చెల్లించాలి

అల్లూరి జిల్లా మన్య సీమ కళాజాత అధ్యక్షులు అప్పలరాజు

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: గత 2018 సంవత్సరంలో ప్రదర్శించిన కళాజాత బకాయి సొమ్ము తక్షణమే చెల్లించాలని అల్లూరి జిల్లా మన్య సీమ కళాజాత అధ్యక్షులు ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 2018 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హాయంలో గ్రామదర్శిని, జన్మభూమి కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వవివిధ సంక్షేమ పథకాలపై గిరిజనులకు కళారూపంలో ప్రదర్శించి అవగాహన పరిచమన్నారు. అప్పటి బకాయి సొమ్ము సుమారు 8 సంవత్సరాలు కావస్తున్న పట్టి కూడా పూర్తిగా చెల్లించకపోవడంతో కళాకారులు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. కళాకారులు కళపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారని చెప్పారు. అనేకమంది కళాకారులు అప్పులు చేసి కార్యక్రమాలు నిర్వహించేందుకు అనేక గ్రామాలు తిరిగారని చెప్పారు. దీంతో ఇప్పటివరకు కళాకారులకు బిల్లులు అందకపోవడంతో అప్పులు పాలై అనేక సమస్యలతో ఇబ్బందులు పడి అధికారుల చుట్టూ తిరిగి అలసిపోయి బకాయి సొమ్ము కోసం వేదనచెందికుటుంబ పోషణ కష్టతరంగా మారి అనేకమంది కళాకారులు మృతి చెందారని కూడా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు స్పందించి కళాకరుల బకాయిలు సొమ్ము చెల్లించి, కళాకారుల కుటుంబాలకు ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రజా శ్రేయస్సు కొరకే కూటమి అడుగులు

టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి స్వామి

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: ప్రజా శ్రేయస్సు కొరకే కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని టిఎన్టియుసి అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఎం. స్వామి అన్నారు. మండలంలోని పోతంగి పంచాయితీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎం. భీమరాజు ఆధ్వర్యంలో సోమవారం శీలం గొంది, చంప పట్టి గ్రామాలలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం వివరించి పాలన తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సు కొరకే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరితపిస్తున్నారని, అందుకు అనుగుణంగానే సుపరిపాలన చేస్తున్నరన్నారు. కూటమి అంటేనే పేద ప్రజల ప్రభుత్వమని, ప్రజలకు ఏం కావాలో అదే సంక్షేమ పథకాలను అమలు పరుస్తున్నరన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల మాజీ అధ్యక్షులు సుబ్బారావు, మాజీ ఎంపీపీ దన్నేరావు, తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి రవి, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు భాస్కరరావు, మండల కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలు ఆదరించండి...

విశాలాంధ్ర-దేవీపట్నం: అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం నేలకోట గ్రామంలో. వికసిత భారత దేశపు అమృతకాలం సేవ, సూపరిపాలన, పేదల సంక్షేమానికి 11 సంవత్సరాలు అయిన సందర్భంగా డోర్ టు డోర్ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక రకములైన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి వివరించడం జరిగింది. అలాగే ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం హర్ ఘర్ జల యోజన పథకం ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం ప్రధానమంత్రి కిషన్ సమ్మాన్ నిధి పథకం ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం ఆయుష్మాన్ భారత్ కార్డులు ప్ర ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం వివిధ సంక్షేమ పథకాలు గురించి బిజెపి మండల అధ్యక్షులు కారం రామన్న దొర వివరించడం జరిగింది. కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అయినాల శ్రీనివాసరావు, బిజెపి నాయకులు, చెదల నాగిరెడ్డి, కార్యకర్తలు, వలల లక్ష్మణ్ రెడ్డి, చెదల ముత్యాల రెడ్డి, వలల నర్సారెడ్డి, చెదల అచ్చిరెడ్డి, వల్ల వెంకటరెడ్డి, చెదల వెంకటరెడ్డి, గ్రామస్తులు లబ్ధిదారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రాజవొమ్మంగి సీఐ గా గౌరీశంకర్

విశాలాంధ్ర-రాజవొమ్మంగి: రాజవొమ్మంగి సీఐగా ఎస్ గౌరీశంకర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు,ఇప్పటి వరకు కాకినాడలో పని చేసి బదిలీపై ఇక్కడకు వచ్చినట్లు తెలిపారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో పడేది లేదని టెలిపారు, బాధ్యతలు స్వీకరించిన సీఐకు ఎస్ఐలు రాజవొమ్మంగి ఎస్సై, నరసింహమూర్తి, జడ్డంగి ఎస్సై చినబాబు,సిబ్బంది అభినందనలు తెలిపారు.

మంత్రి ఇచ్చిన మాట ప్రకారం వైద్య సిబ్బందిని నియమించాలి

గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ డిమాండ్

విశాలాంధ్ర-బెలగాం: గిరిజన శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఇచ్చిన మాట, పెట్టిన మొదటి సంతకం మేరకు తక్షణమే గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో, వసతిగృహాల్లో గతంలో పనిచేసిన "ఆదివాసీ ఆరోగ్యం" వైద్య సిబ్బందిని విధుల్లోకి తీసుకుని గిరిజన విద్యార్థుల ప్రాణాలు కాపాడాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ డిమాండ్ చేసారు. సోమవారం ఏడో రోజు నిరసనలో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట "ఒంటికాలి" పై నిలబడి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల ప్రాణాలు పోతున్నా పాలకులు, అధికా రులు నిర్లక్ష్యంగా ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. గిరిజన విద్యార్థుల మరణాల సంఖ్య పెరగకముందే వైద్య సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేసారు. గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు పల్ల సురేష్, చెల్లూరి సీతారాం, జట్ల బంగార్రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు తీళ్ళ గౌరిశంకరావు, న్యాయవాది వెంకటరమణ, గిరిజన సంక్షేమ సంఘం నాయకులు తాడంగి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మంచితనానికి నిలువెత్తు నిదర్శనం అశోక్ గజపతిరాజు

గోవా గవర్నర్ గా నియమితులు కావడం హర్షణీయం

విశాలాంధ్ర-చింతపల్లి: మంచితనానికి నిలువెత్తు నిదర్శనం పూసపాటి అశోక్ గజపతిరాజు అని టీడీపీ అరకు పార్లమెంట్ బీసీ సెల్ లో ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సామాన్య జీవితంలోనే గాక రాజకీయాలలోనూ రారాజు గ ఉన్న వ్యక్తి పూసపాటి అశోక్ గజపతిరాజు అన్నారు. విలువలతో కూడిన రాజకీయాన్ని చేసి అనేక పదవులు అధిరోహించి ఆ పదవులకే వన్నెతెచ్చిన వ్యక్తి అశోక గజపతిరాజు అన్నారు. అటువంటి మంచితనానికి నిలువెత్తు సాక్ష్యంగా ఉన్న ఆయనను గోవా గవర్నర్ గా నియమించడం హర్షణీయం అన్నారు. తెదేపా అధినేతగా ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన పార్టీలో ఉన్న అనేకమందిని ఉన్నత పదవులలో నియమించడంలో ఆయనకు ఆయనే సాటి అని కొనియాడారు.

సురక్షిత ప్రయాణానికి వేగ నియంత్రణ అవసరం

వాహనదారులకు లైసెన్స్ తప్పనిసరి

ద్విచక్ర వాహన ప్రయాణంలో విధిగా హెల్మెట్ ధరించాలి

ట్రాఫిక్ నిబంధనలు పాటించండి - సిఐ వినోద్‌బాబు

విశాలాంధ్ర-చింతపల్లి: సురక్షిత ప్రయాణానికి వేగ నియంత్రణ అవసరమని స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం వినోద్ బాబు అన్నారు. అల్లూరి జిల్లా ఎస్ పి అమిత్ బర్దర్, చింతపల్లి ఏఎస్పీ నవ జ్యోతి మిశ్రా ల ఆదేశాల మేరకు సోమవారం ఆయన చింతపల్లిలో పాత్రికేయుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఏజెన్సీలో చోటు చేసుకున్న వివిధ సంఘటనల నేపథ్యంలో వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. అదే క్రమంలో వాహన దారులకు సంబంధించి పలు సూచనలు చేశారు. ప్రస్తుతం ఏజెన్సీలో జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతుండడం, విస్తారంగా వర్షాలు కురుస్తున్న విషయం అందరికీ తెలిసిందే అన్నారు. విస్తరణ రహదారులలోనే గాక ఈ మధ్యకాలంలో అనేకచోట్ల ద్విచక్ర వాహన ప్రమాదాలు చోటు చేసుకున్న విషయం పాఠకులకు తెలిసిందే అన్నారు. ఈ క్రమంలో వాహనదారులు ప్రధానంగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహనాలపై ఇద్దరకు మించి ప్రయాణించరాదని, ర్యాష్ డ్రైవింగ్ చేయరాదని, ద్విచక్ర వాహన దారులు విధిగా హెల్మెట్ ధరించాలని, సెల్ ఫోన్ లో మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, పరిమితికి మించి ప్రయాణికులను వాహనాలలో ఎక్కించరాదని పత్రికా ముఖంగా ఆయన పిలుపు నిచ్చారు. వాహనాల యజమానులు, వాహనాలకు సంబంధించిన అన్ని రకాల పత్రాలను కలిగి ఉండాలని, లేని పక్షంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వాహనదారులు ఈ విషయాలను గమనించాలని ఆయన సూచించారు. మన్య ప్రాంతంలో జాతీయ రహదారుల విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో అన్ని రకాల వాహనాలు రాకపోకలు సాగించడంలో వేగ నియంత్రణ పాటించాలని సూచించారు.. మైనర్లకు వాహనాలను ఇవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. .వాహనాలు నడుపుతూ మైనర్లు పట్టు బడితే, వాహనాలను సీజ్ చేయడమే కాకుండా, తల్లి దండ్రులకు కూడా కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగు తుందన్నారు. ఈ నేపథ్యంలో వాహనదారులు తప్పనిసరిగా అధికారులు చూపించిన పై నిబంధనలు పాటించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా : - ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఎక్కడ, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా డ్రోన్ కెమెరాలతో నిఘాను పెంచుతున్నట్లు సి ఐ వినోద్ బాబు వివరించారు. చింతపల్లి ఏజెన్సీలో ముఖ్యమైన కూడళ్ళతో పాటు పలు అనుమానిత ప్రాంతాల పై ప్రత్యేక నిఘా ఉంచినట్లు ఆయన తెలిపారు. అదే క్రమంలో ఆయా ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టి సాధించడమే కాకుండా, భద్రత చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మోటార్ వాహనాల నిబంధనలు ఉల్లంఘించినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగు తుందని, అసాంఘిక కార్యక్రమాలకు యువత దూరంగా ఉండాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్ వలన యువత ప్రాణాలు కోల్పోయి తల్లిదండ్రులకు పుత్ర శోకం కలిగిస్తున్నారని, అదే క్రమంలో కొంతమంది యువత గంజాయి మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, ఇటువంటి వాటిని నియంత్రించేందుకు డ్రోన్ కెమెరాల ద్వారా నిఘాను పెంచుతున్నట్లు ఈ సందర్భంగా ఆయన వివరించారు.

మావోయిస్టు వారోత్సవాలను భగ్నం చేస్తాం

ఈనెల 28 నుంచి వచ్చేనెల (ఆగస్టు) 3 వరకు జరుగనున్న మావోయిస్టు వారోత్సవాలను భగ్నం చేస్తామని సీఐ వినోద్ బాబు అన్నారు. ఈ నేపథ్యంలో మన్య ప్రాంతంలో ప్రత్యేక పోలీసు బలగాలతో గాలింపు చర్యలు చేపడుతున్నామని, అదే క్రమంలో అనుమానిత ప్రాంతాలు, ముఖ్య కూడళ్లలో నిఘాను పటిష్టం చేయడం జరిగిందన్నారు. ప్రజా ప్రతినిధులకు, ఇతర నాయకులకు నోటీసులు జారీ చేయడం జరిగిందని, వారోత్సవాలు ముగిసే వరకు సురక్షిత ప్రాంతాలలో ఉండాలని ఆ నోటీసులలో ప్రజా ప్రతినిధులు నాయకులకు సూచించడం జరిగిందని ఈ సందర్భంగా సీఐ వినోద్ బాబు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై వెంకట రమణ పాల్గొన్నారు.

రక్తహీనత పై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం

ఎంపిటిసి దేవదాస్

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: రక్తహీనతపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సాగర పంచాయతీ ఎంపిటిసి దేవదాస్ అన్నారు. నేచర్ యూనిసెఫ్ ఆధ్వర్యంలో సాగర పంచాయతీ లో సికిల్ సెల్ ఎనీమియా రక్తహీనతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తహీనతపై గిరిజనులకు ఎటువంటి అవగాహన లేకపోవడం వలన అనేకమంది రక్తహీనతతో మృతి చెందుతున్నారని చెప్పారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నేచర్ యూనిసెఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తూ గిరిజనులకు అవగాహన పరిచేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. రక్తహీనతపై అవగాహన ద్వారా తెలుసుకున్న ప్రతి ఒక్కరు కూడా ప్రతి గ్రామంలో తెలిసే విధంగా సమాచారం అందించేందుకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఒక్కరు కూడా స్థానికంగా పండించిన వివిధ పోషక ఆహార విలువైన పదార్థాలు, ఆహార పంటలను వినియోగించాలని చెప్పారు. ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ తీసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. అనంతరం జైపూర్ జంక్షన్ బాలికల ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో రక్తహీనతపై బాలికలకు వివరించి ఆరోగ్యం పట్ల వ్యక్తిగత పరిశుభ్రత పై కళాజాత రూపంలో నేచర్ బృందం అవగాహన పరిచారు. ఈ కార్యక్రమంలో సాగర సర్పంచ్ తౌడమ్మ, నేచర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు హద్దు, సునీల్, హరి, పద్మ శైలజ, కళాజాత బృందం సభ్యులు, కృష్ణ బాబు, సంతోష్ కుమార్, సచివాలయ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

వాహనాలను నడిపినప్పుడు జాగ్రత్తలు పాటించాలి

ఎస్సై కే నీలకంఠం

విశాలాంధ్ర-కొమరాడ: వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని కొమరాడ ఎస్సై కి నీలకంఠం సోమవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో ఆయన అవగాహన సందర్శన నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన యజమానికి లైసెన్స్ హెల్మెట్ వాహనాలు సంబంధించి పలు పత్రాలు వాహనంలో ఉంచుకోవాలని ఎవరైనా 18 సంవత్సరాల లోపు ఎవరైనా వాహనాలు నడిపితే ఎంతటి వరకు అయినా చర్యలు తప్పు అని ముందుగా వాహన యజమాని చర్యలు తీసుకుంటామని అలాగే యువతీ యువకులు ప్రతి ఒక్కరు ఆన్లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని యువత మద్యం నాటు సారా గంజాయి వంటి మత్తు పదార్థాలు దూరంగా ఉండాలని ఆయన అన్నారు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పి-4 కార్యక్రమం నిర్బంధం చేయరాదు

విశాలాంధ్ర-బెలగాం: జీరో పావర్టీ (పి-4) కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థి కుటుంబాలను తప్పనిసరిగా దత్తత తీసుకోవాలంటూ విద్యాశాఖ అధికారులు నిర్బంధం చేయడం సరికాదని పిఆర్టీయు ఎపి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం. క్రిష్ణయ్య, ఎ.ఎం గిరిప్రసాద్ తెలిపారు. పి-4 విధానంలో భాగంగా ప్రతి ప్రధానోపాధ్యాయుడు కనీసం 5 కుటుంబాలను, ఉపాధ్యాయులు 2 కుటుంబాలను తప్పనిసరిగా దత్తత తీసుకుని ఆన్లైన్ రిజిస్టర్ చేయాలని విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులకు లింక్ లు పంపి రెండు రోజుల్లో ప్రక్రియ పూర్తిచేయాలని పదే పదే ఒత్తిడి చేయడం, పి-4 రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని అత్యవసరంగా పూర్తి చేయాలంటూ ఉపాధ్యాయులకు తాకీదులు ఇవ్వడం ద్వారా ఉపాధ్యాయులను ఒత్తిడికి గురిచేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలం గడిచినా ఇప్పటివరకు ఒక్క డిఏ కూడా మంజూరు చేయలేదని, 12వ పిఆర్సి కమీషనర్ ను నియమించలేదని వెంటనే పిఆర్సి కమీషన్ చైర్మన్ ను నియమించి 30% ఐఆర్ ప్రకటించాలని, ఇటీవల బదిలీలలో సర్దుబాటుకు గురై దాదాపు 2 నెలలుగా జీతాలు పొందలేకపోతున్న ఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించాలని పిఆర్టీయు ఎపి పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎవరైనా స్వచ్ఛందంగా పి-4 కార్యక్రమంలో భాగస్వాములైతే హర్షిస్తామని అంతేతప్ప విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులపై రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటూ ఒత్తిడి చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామని, ఉపాధ్యాయులు బలవంతంగా రిజిస్టర్ కావలసిన అవసరం లేదని ఉపాధ్యాయులు ఎవరూ ఆందోళన చెంద వలసిన అవసరం లేదని, ఉపాధ్యాయులను రిజిస్టర్ కావాలని నిర్బంధం చేస్తే కార్యాచరణ రూపొందిస్తామని పిఆర్టీయు ఎపి పక్షాన తెలియజేస్తున్నామన్నారు. కమీషన్ చైర్మన్ ను నియమించి, 30% ఐఆర్ ప్రకటించాలని, ఇటీవల బదిలీలలో సర్దుబాటుకు గురై దాదాపు 2 నెలలుగా జీతాలు పొందలేకపోతున్న ఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించాలని పిఆర్టీయు ఎపి పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎవరైనా స్వచ్ఛందంగా పి-4 కార్యక్రమంలో భాగస్వాములైతే హర్షిస్తామని అంతేతప్ప విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులపై రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటూ ఒత్తిడిచేయడాన్ని వ్యతిరేకిస్తున్నామని, ఉపాధ్యాయులు బలవంతంగా రిజిస్టర్ కావలసిన అవసరం లేదని ఉపాధ్యాయులు ఎవరూ ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ఉపాధ్యాయులను రిజిస్టర్ కావాలని నిర్బంధం చేస్తే కార్యాచరణ రూపొందిస్తామని పిఆర్టీయు ఎపి పక్షాన తెలియజేస్తున్నామన్నారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు

విశాలాంధ్ర-కొమరాడ: ఆంధ్ర ఒరిస్సా వచ్చిన వాహనాల్లో స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో సోమవారం ఎస్ఐ కే నీలకంఠం ముమ్మరంగా వాహనాల తనిఖీ నిర్వహించారు మావోయిస్టు వారో త్సవాలు భాగంగా నాఖబంది వాహనాలు తనిఖీ నిర్వహించారు ఎస్సై మాట్లాడుతూ జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఆదేశాల ప్రకారం వాహనాలు తనిఖీ నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాధులకు మూల కారణాలపై దృష్టి సారించి సమష్టిగా నియంత్రణ చర్యలు చేపట్టాలి

వ్యాధిగ్రస్తుల ఆరోగ్యంపై పర్యవేక్షణ ఉండాలి

డాక్టర్ జగన్మోహన్

విశాలాంధ్ర-బెలగాం: గ్రామాల్లో ప్రజలు రోగాల బారిన పడకుండా అందుకు కారణమైన వాటిపై సమష్టి కృషితో నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్.సి.డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్ మోహనరావు పేర్కొన్నారు. సీతానగరం మండలం లక్ష్మీపురం గ్రామాన్ని సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. గత కొద్దిరోజులుగా గ్రామంలో పలువురికి అనారోగ్య లక్షణాలు చోటు చేసుకున్నాయన్న నేపథ్యంలో ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితులు, అందుతున్న వైద్య సేవలపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. అక్కడ వైద్య శిబిరాన్ని తనిఖీ చేశారు. రోజువారీ ఓపి వివరాలు పరిశీలించగా కీళ్లు, కండరాల నొప్పులతో కొద్దిగా జ్వర లక్షణాలు నమోదు అయ్యాయన్నారు. ఇప్పటికే గ్రామంలో డిఎంహెచ్ఓ సందర్శించి వైద్యాధికారి, వైద్య సిబ్బందికి తగు సూచనలు చేశారన్నారు. ప్రస్తుతం చాలావరకు తగ్గుముఖం పట్టాయన్నారు. నిర్ధారణ పరీక్షలు నివేదికల్లో గ్రామంలో ఎక్కడా మలేరియా, డెంగ్యూ జ్వరాలు నమోదు కాలేదన్నారు. త్రాగునీటి స్వచత పరీక్షల వివరాలపై వైద్య సిబ్బందిని ఆరా తీశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా పారిశుధ్య పక్షోత్సవాలు జరుగుతున్న తరుణంలో గ్రామంలో పారిశుద్ధ్యం నిర్వహణపై అడిగి తెలుసుకున్నారు. వ్యాధులు ప్రబలకుండా ఉండాలంటే అందుకు ప్రధాన కారణమైన పారిశుధ్యం, నీటి నిల్వలు, అపరిశుభ్ర పరిసరాలపై దృష్టి కేంద్రీకరించాలని, సంబంధిత శాఖల సమన్వయంతో నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఎప్పటికపుడు గ్రామంలో వైద్య సిబ్బంది ఫీవర్ సర్వే చేపడుతూ లక్షణాలు గుర్తించిన వారికి తగు చికిత్స అందజేసి పర్యవేక్షణ చేయాలన్నారు. అనంతరం గ్రామంలో దీర్ఘకాలిక రోగుల చికిత్స, పర్యవేక్షణపై సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది హరిప్రియ, లక్ష్మీ ఉన్నారు. ..

కూటమి ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమం సాధ్యం

టీడీపీ పాడేరు నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి

విశాలాంధ్ర-పాడేరు: కూటమి ప్రభుత్వంతోనే పేద ప్రజల సంక్షేమం సాధ్యమవుతుందని తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇంచార్జి మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి పేర్కొన్నారు.అల్లూరి జిల్లా పాడేరు మండలం సుండ్రుపుట్టు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాడేరు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ముఖ్యఅతిథిగా పాల్గొని ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేసిన మేలుని వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే గిరిజన ప్రాంతంలో అభివృద్ధి జరిగిందని ఇప్పుడు కూడా కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం- అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.ప్రతి ఇంట్లోనూ ఏయే సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందారనే విషయాన్ని వివరించి వారికి సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా స్థానికులు ఆమెకు పలు సమస్యలను విన్నవించారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆమె భరోసా ఇచ్చారు. పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి విషయంలో ప్రభుత్వం వెనకడుగు వెయ్యబోదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను ప్రభుత్వం అమలు చేస్తూ ఉంటే ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అడుగు రోడ్డు కూడా వేయని నాయకులు ఈరోజు రహదారుల గురించి మాట్లాడటం విడ్డూరం గా ఉందన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో డోలి మోతల నివారణ కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసి ఒకేసారి 200 పనులను చేపడితే అది చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయన్నారు. ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం ఆపకపోతే ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదన్నారు. బొర్రా విజయ రాణి, వార్తన వరలక్ష్మి, దన్నెటి పాలసీ సురేష్, కొట్ట గుల్లి రమేష్ నాయుడు గండేరు శ్రావణ్ కుమార్, కోడా కోటి బాబు, ధన, శేషు, నరేష్ కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదివాసీలకు 100% రిజర్వేషన్ ఇచ్చిన తరవాతనే ఏజెన్సీ ప్రాంత టీచర్స్ పోస్టులు భర్తీచేయాలి

సిఎం హామీని అమలు చేయాలి

ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు అప్పలనరస డిమాండ్

విశాలాంధ్ర-పెదబయలు: సోమవారం పాడేరు లో గల మోదకొండమ్మ గుడి వద్ద ఆదివాసీ డీఎస్సీ సాధన కమిటీ %ు% ఆదివాసీ నిరుద్యోగుల సంఘం అధ్యర్యంలో రాష్ట్ర సదస్సు నిర్వహించడం జరిగింది .ఈ సదస్సులో ఆదివాసి నిరుద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ ఎస్ సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనరస మాట్లాడుతూ ఏజెన్సీలో స్థానిక ఆదివాసులకే ఉపాధ్యాయ, ఉద్యోగాలు ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ అమలుకు గిరిజన సలహా మండలి(టిఏసి) లో తీర్మానం చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ఆచరణ లో జాప్యం కావడం వల్ల వేలాది మంది ఆదివాసి నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందాని అన్నారు. స్థానిక ఎస్టి అభ్యర్థులతో భర్తీ చేయాలనీ, ఉద్యోగ నియామకాల చట్టం చేయాలన్న ఆదివాసుల కోరిక నెరవేర్చిన తరువాతనే ఏజెన్సీ ప్రాంత టీచర్స్ పోస్టులు భర్తీ చేయాలనీ కోరారు. దానికి అనుగుణంగా మెగా డీస్సి నోటిఫికేషన్ లో పేరకున్న ఏజెన్సీ ప్రాంత టీచర్స్ పోస్టులు మినహాయింపు ఇవ్వాలని తదనంతరం ఆదివాసి స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ జారీ చేయాలని కోరారు.గత నాలుగున్నర ఏళ్లుగా ఆదివాసీ స్పెషల్ %ణూజ% సాధన కమిటీ నూరు శాతం రిజర్వేషన్ సాధనకై పోరాడుతుందని, రాష్ట్ర గిరిజన మంత్రి, సి.ఎం.ఓ ఆఫీస్ తో నిర్వహించిన చర్చలు అనంతరం నూరు శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ రిజర్వేషన్ కల్పిస్తామని సి.ఎం ప్రకటించారాని, కానీ మెగా డీఎస్సీ లో అమలుకు ఉత్తర్వులు జారీ చేయకపోవడం వల్ల వేలాదిమంది టీచర్స్ ఉద్యోగ కోల్పోయి నిరుద్యోగులగా మిగిలిపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కుంటిసాకులు చూపిస్తూ 50%లేదా 100% అంటూ రిజర్వేషన్ అంటూ గందరగోళం కల్పిస్తున్నారని అన్నారు. 50% లేదా జనబా ప్రాతిపదిగిన రిజర్వేషన్ కల్పించడం తీవ్రమైన తప్పి దం అవుతుందని, చరిత్రకం గా జరుగుతున్నా అన్యాయం మరింత ఎక్కువగా అవుతాయని అన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా ప్రభుత్వం చర్యలు ఉంటే మాత్రం తీవ్ర ప్రతిఘటన ఉంటుందని హెచ్చరించారు. మెగాడిఎస్సి నోటిఫికేషన్ లో టీచర్ పోస్టులు పెంచవచ్చు తగ్గించవచ్చు లేదా ప్రభుత్వ అవసరాన్ని బట్టి నోటిఫికేషన్ రద్దు చేయవచ్చని ప్రభుత్వం పేరు కోవడం ఆదివాసీల సమస్య పరిష్కారానికి ఒక అవకాశం ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ముందుగా వ్యవహరించడం వల్ల ఆదివాసులకు తీవ్రమైన అన్యాయం జరిగే అవకాశం ఉంది. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. బల్ దేవ్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పులో ఎమున్నప్పటికి, ఐదో షెడ్యూల్ ప్రాంతంలో 1/70 భూ బదలాయింపు నిషేద చట్టం, పెసా, అటవీ హక్కుల గుర్తింపు చట్టం వంటి కఠినమైన రాజ్యంగ చట్టాలు అమలులో ఉన్నాయని, వాటిని ఉల్లంగించడానికి వీలులేదని అన్నారు.ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ జిల్లా కన్వీనర్ ఎస్. ధర్మన్న పడాల్ కోకన్వీనర్ కూడ రాధాకృష్ణ మాట్లాడుతూ షెడ్యూల్ ప్రాంతంలో జనాభా ఆధారిత రిజర్వేషన్లకు తావులేదని, చట్టపరంగా ప్రమాదకరమైనదిగా పరిణమించి, సామాజిక అశాంతిని, రాజ్యాంగపరమైన సమస్యలు పుట్టిస్తాయని, ఆదివాసేతరుల వలసలను ప్రోత్సహించి, ఆదివాసుల భూముల దుర్వినియోగం, రాజకీయ దోపిడీ జరగడానికి అవకాశం కల్పిస్తుందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి నిరుద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ సాగిన సత్యనారాయణ ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ జిల్లా కన్వీనర్ సాగిన ధర్మన్న పడాల్ కోకన్వీనర్ రాధాకృష్ణ డీఎస్సీ అభ్యర్థులు ఎం భవాని రాణి కృష్ణం పాడల్ శంకర్ రాజం నాయుడు రాజు ప్రవీణ్ విష్ణుమూర్తి. వినయ్ చలపతి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర!ఎస్.టి సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి కి అభినందనలు

కూటమి నాయకులు

విశాలాంధ్ర-వి.ఆర్.పురం: రంపచోడవరం శాసనసభ సభ్యురాలుగా పదవుల కొలువులో అధిష్టానందృష్టిలో మిరియాల శిరీష దేవి, అద్భుతమైన ప్రతిభకు కూటమి నాయకులు రాష్ట్ర!ఎస్.టి, సంక్షేమ కమిటీ చైర్మన్ గా ఉన్నత స్థాయిపదవికి అలంకరించిన శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి,కి మండలం జనసేన,తెలుగు దేశం పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు. సోమవారం జడ్పీ.టి.సి,వాళ్ళ రంగారెడ్డి ఇంటి ఆవరణలో జనసేన పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు వీర మహిళ అధ్యక్షత సమావేశం, ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా జడ్పీ.టి.సి.వాళ్ళ రంగారెడ్డి, జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ మాట్లాడుతూ శాసన సభ్యురాలుగా ఏజెన్సీ ప్రాంతంలో అన్నీ మండలాల్లో విశేషమైన ఆదరణ పొందుతూ మంచి ఉన్నతమైన కార్యక్రమాలు తో ముందుకు వెళు న్నారని స్పష్టం చేశారు. రాబోయే కాలంలో ఉన్నతమైన పదవులు రావాలని వారు ఆకాక్షించారు. రాష్ట్ర! ఎస్.టి, సంక్షేమ కమిటీ చైర్మన్ గా ఆదివాసీలకు సేవలు అందించాలని సూచించారు.మొట్టమొదటి సారి అసెంబ్లీలో మిరియాల శిరీష దేవి మాట్లాడిన తీరు నియోజకవర్గ ప్రజలు గుండెల్లో ఇప్పటికీగుర్తుందని వారు ఎప్పటికీ మర్చిపోలేరని ఆనంద వ్యక్తంచేశారు. అసెంబ్లీ లో మాట్లాడిన వాగ్దాటికి రాష్ట్ర ప్రజలు బ్రహ్మరథం పట్టారని శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి,చరిష్మాని వారు గుర్తు చేశారు. శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బీరక సూర్య ప్రకాశ్ రావు,జనసేన పార్టీ కార్యదర్శి బాగుల అంజన్ రావు,నాయకులు ముంజపు సాయిరాం, లక్ష్మణ్, ముంజపు శ్రీరామ్, జనసేన పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలి

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలి

విశాలాంధ్ర-కొమరాడ: సోమవారం ఎంపీడీవో ఏ రమేష్ ఉలిపిరి బాలికల వసతిగృహాన్ని పరిశీలించారు ముందుగా విద్యార్థుల ఒక రికార్డులు ఉపాధ్యాయులు రికార్డులు పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మన్యం జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ ఆదేశాల ప్రకారం వసతి గృహంలో పరిశీలించడం జరిగిందని విద్యార్థులకు భవిష్యత్తులో జరగనున్న పోటీ పరీక్షల్లో ముందస్తు ప్రణాళిక అవసరమని ప్రతి ఒక్క విద్యార్థి పై ఆరోగ్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అనంతరం విద్యార్థులకు వండుతున్న భోజనం వంట గదిని పరిశీలించారు ఇక్కడ విద్యార్థులకు అందుతున్న మౌలిక సదుపాయాల గురించి ప్రధానోపాధ్యాయులకు జి రామ గోవింద అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో వార్డెన్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

పేదరికం నిర్మూలన మన అందరి బాధ్యత

విశాలాంధ్ర-రంపచోడవరం : ఏజెన్సీలో పేదరికం లో ఉన్న వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ఒక్కొక్క అధికారి ఒక్కొక్క కుటుంబాన్ని దత్తత తీసుకోవాలని రంప చోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో ముఖ్యమంత్రి పి 4 అనే ప్రోగ్రాం ద్వారా పేద కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కేఆర్ కల్ప ఎ పి ఓ జనరల్ డివిఎస్‌వి రమణ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పాత్రికేయులతో మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రివర్యులు పేదవారిని ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా పి 4 అనే కార్యక్రమం ద్వారా ప్రతి ఐఏఎస్ అధికారులు ముందుగా ఒక్కొక్క కుటుంబాన్ని దత్తత తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనుల లో నూటికి 20 మంది బాగా పేదరికంలో ఉన్నారని వీరిని అన్ని విధాల అభివృద్ధి చెందే విధంగా ఒక్కొక్క అధికారి, ఒక్కొక్క పాత్రికేయ మిత్రుడు ఒక్కొక్క కుటుంబాన్ని దత్తత తీసుకొని పేదరికంలో ఉన్నవారి జీవనశైలిని మార్పు వచ్చే విధంగా మనందరం కృషి చేయాలని ఆయన అన్నారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ కేఆర్ కల్పశ్రీ మాట్లాడుతూ ఏజెన్సీలోని గిరిజనులు అనేకమంది చాలా పేదరికంలో ఉన్నారని వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా మనమందరం కృషి చేయాలని ఆమె అన్నారు. మన ముఖ్యమంత్రివర్యులు పి 4 ప్రోగ్రాం ద్వారా పేదవారిని గుర్తించి వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ఒక్కొక్క అధికారి ఒక్కొక్క కుటుంబాన్ని దత్తత తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వి. అంబేద్కర్,డిప్యూటీ డైరెక్టర్లు రుక్మాండయ్య, షరీఫ్, ఏపీవో జనరల్ డివిఎస్వి రమణ, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, పాత్రికేయులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణదారులకు రెవెన్యూ శాఖ అధికారులు నోటీసులు జారీ

రెండు రోజుల్లో మీరు తొలగించకపోతే మేమే తొలగిస్తాం

విశాలాంధ్ర-పాడేరు: అల్లూరి సీతారామ రాజు జిల్లా పాడేరు కేంద్రంలో ఆర్ఎంబి రోడ్డుకు ఇరువైపులా ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన దుకాణదారులకు సోమవారం రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేశారు.రెండు రోజుల్లో మీరు నిర్మించుకున్న నిర్మాణాలు తొలగించాలని లేనిపక్షంలో నిర్మాణాలు మేమే తొలగిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. పాడేరు అల్లూరి జిల్లా కేంద్రం కావడంతో రోజురోజుకు పాడేరు పట్టణమంతా ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు ప్రజలు ఇబ్బందులు గురి అవుతున్న సంగతి అందరికీ విధితమే. అలాగే ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురైన దానిపై అధికారులు దృష్టి సారించి ప్రభుత్వ భూములు స్వాదిన పరచుకోవాలని కోర్టు ఆదేశాలు ఇచ్చి ఉన్నప్పటికీ తూతూ మంత్రంగా ఆక్రమానాలు తొలగించి వదిలివేసిన పరిస్థితి ఉంది. మళ్లీ ఇప్పుడు నోటీసులు జారీచేసి వదిలి వేస్తారో తొలగిస్తారో వేచి చూడాల్సిందే మరి.

మా రోడ్లు బాగు చేయండి మహాప్రభో

విశాలాంధ్ర-సీలేరు: జీకేవీధి మండలం ఆర్వీనగర్ నుంచి పాలగడ్డ వరకు ఉన్న అంతరాష్ట్ర రహదారి బాగు చేయండి మహాప్రభో అంటూ ఈ ప్రాంత ప్రజలు ఎంత మొర పెట్టుకున్నా అధికారులు పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. సంవత్సరాల తరబడి ఈ రహదారి ఇంత దారుణంగా ఉన్నా సరే సంబంధించిన అధికారులు పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని ఈ ప్రాంత ప్రజలు అంటున్నారు. ఎంతమంది అధికారులను ఎంత మంది రాజకీయ నాయకులకు ఈ ప్రాంత ప్రజలు విన్నవించినా పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని అంటున్నారు. పది రోజుల క్రితం ఆర్అండ్‌బి ఈఈ గారు సంబంధించిన కాంట్రాక్టర్ వచ్చి చూసినప్పటికీ మోక్షం కలగలేదని ఈ సందర్భంగా అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే పనులు ప్రారంభించాలని లేనిచో ఈ ప్రాంత ప్రజలు రోడ్లెక్కి నిరసన కార్యక్రమాలు చేసే పరిస్థితులు వస్తాయని దానికి సంబంధించిన అధికారులే బాధ్యత వహించాలని ఈ ప్రాంత ప్రజలు అన్నారు.

జంట హత్యా కేసుల నేరంలో నిందితుడికి యావజ్జీవ శిక్ష ...

పార్వతీపురం మన్యం ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి వెల్లడి

విశాలాంధ్ర-పార్వతీపురం/ మక్కువ: జిల్లాలోమక్కువ పోలీస్ స్టేషనులో 2018 సంవత్సరంలో నమోదైన జంట హత్యల(డబల్ మర్డర్) నేరంకేసులో నిందితుడు గిన్నివల్లి సింహాద్రి తండ్రి లేట్ పెదపెంటయ్యకు రెండవ అదనపు జిల్లా కోర్ట్ జడ్జి ఎస్.దామోదరరావు యావజ్జీవ కఠిన కారాగార జైలుశిక్ష మరియు వేయి రూపాయలు జరిమానా విధిస్తూ సోమవారంనాడు తీర్పువెల్లడించినట్లు పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళ్ళితేపార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలం, పలికివలస గ్రామంనకు చెందిన పిర్యాది ఒమ్మి పైడిరాజు తండ్రి లేట్ సోములు జూన్ 18, 2018నాడు సాయంత్రంఆరు గంటల సమయంలో మక్కువ పోలీస్ స్టేషన్ లో చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఫిర్యాదుదారుడు అదే గ్రామానికి చెందిన గిన్నిపల్లి సింహాద్రి గ్రామస్తులతో భూవివాదంలో చిక్కుకున్నాడని, దీనిని ఫిర్యాదుదారుడి తండ్రి మరియు గ్రామ పెద్దలు సామరస్యంగా పరిష్కరించుకున్నారని ఫిర్యాదుదారుడు ఒమ్మి పైడిరాజు నివేదించారు. ఈఒప్పందంతో అసంతృప్తి చెందిన నిందితుడు వారిని చంపేస్తానని బెదిరించాడని, ఫిర్యాదుదారుడి తల్లిదండ్రులు ఒమ్మి సోములు (55) మరియు ఒమ్మి నారాయణమ్మ (50) తమపొలంలో మేకలను మేపుతుండగా, నిందితుడు వారిపై దాడిచేసి, వారి తలలను కొట్టి, గొంతు కోసివేయడంతో తక్షణమే మరణించారు. నిందితుడు సంఘటన స్థలంనుండి బయలుదేరేటప్పుడు వారిని చంపానని అరిచాడని, ఫిర్యాదుదారుడు తన తల్లిదండ్రులు పొలంలో చనిపోయి ఉండటాన్ని చూసి, నిందితుడుపై అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మక్కువ పోలీస్ స్టేషన్‌లో లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు .అతని పిర్యాదు మేరకు డబల్ మర్డర్ కేసుగా అప్పటి ఎస్సై కే.కృష్ణ ప్రసాద్ నమోదుచేసారు. అనంతరం అప్పటి సాలూరు రూరల్ సర్కిల్ సిఐ సయ్యద్ ఇలియాస్ మహమ్మద్

ఈకేసును దర్యాప్తుచేసి, నిందితుడుని అదేనెల జూన్ 20నఅరెస్టు చేసినారు. దర్యాప్తు అనంతరం కోర్టులో తగిన సాక్ష్యాదారాలతో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు. ఈకేసులో ప్రాసిక్యూషను పూర్తయ్యే విధంగా మక్కువ పోలీసులు చర్యలు చేపట్టగా, విచారణలో నిందితుడుపై నేరారోపణలు రుజువు కావడంతో సదరు నిందితుడుకి యావజ్జీవ కఠిన కారాగార శిక్ష, మరియు వేయి రూపాయలు జరిమానా, జరిమానా కట్టని యెడల ఒక నెల సాదారణ జైలు శిక్ష విధిస్తూ పార్వతీపురం రెండవ అదనపు జిల్లా కోర్ట్ జడ్జి ఎస్.దామోదరరావు సోమవారంనాడు తీర్పును వెల్లడించడం జరిగిందన్నారు. ఈకేసులో నిందితుడుపై నేరం నిరూపణ అయ్యేవిధంగా పోలీసుల తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటరు మజ్జి జగన్నాథం వాదనలు వినిపించగా, పార్వతీపురం సబ్ డివిజనల్ ఏఎస్పీ అంకిత సురాన,సాలూరురూరల్ సర్కిల్ సిఐ రామకృష్ణ పర్యవేక్షణలో మక్కువ ఎస్ఐ ఎం.వి.రమణ, కోర్టు కానిస్టేబుల్ రాంబాబు,కోర్ట్ మోనటరింగ్ ఏ ఎస్ఐ దాళినాయుడు సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపర్చారన్నారు. ఈకేసులో నిందితుడుకి శిక్షపడే విధంగా పోలీసులతరుపున వాదనలు వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటరు మజ్జి జగన్నాధరావుని,పర్యవేక్షణ అధికారి పార్వతీపురం సబ్ డివిజనల్ ఏఎస్పీ అంకిత సురానను, దర్యాప్తు అధికారి సిఐ సయ్యద్ ఇలియాస్ మహమ్మద్ ను, సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరిచిన ప్రస్తుత సాలూరు రూరల్ సర్కిల్ సిఐ రామకృష్ణ, మక్కువ ఎస్ఐ ఎం.వి.రమణ, కోర్టు కానిస్టేబుల్ రాంబాబు, కోర్ట్ మోనటరింగ్ ఏ ఎస్ఐ దాళినాయుడులను జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి అభినందించారు.

పి ఫోర్ సర్వే వేగవంతం చేయాలి

ఎంపీడీవో రమేష్

విశాలాంధ్ర-కొమరాడ: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా చేపడుతూ చేపడుతున్న పి4 సర్వే వేగవంతం చేయాలంటూ సోమవారం గంగిరేగివలస ఉలిపిరి గ్రామ సచివాలయాల్లో ఎంపీడీవో పి4 సర్వే తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్ట ఉన్న పేద కుటుంబాలకు పి4 ద్వారా గుర్తించడం జరుగుతుందని వీళ్లకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని పి4 సర్వేలో మొత్తం 162 కుటుంబాలు గ్రామసభలో ఆమోదించి ఆన్లైన్లో అప్లై చేయడం జరిగింది అన్నారు.జ

గణనీయంగా పెరిగిన అడ్మిషన్లు...

విశాలాంధ్ర-పాలకొండ : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురులో అడ్మిషన్లు గణనీయంగా పెరిగినట్లు కళాశాల ప్రిన్సిపాల్ వేమూరి హరగోపాల్ సోమవారం తెలియజేశారు గత సంవత్సరం ఇదే ప్రథమ సంవత్సరంలో 243 మంది జాయిన్ అవ్వగా ఈ సంవత్సరం 2 75 మంది జాయిన్ అయినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు అడ్మిషన్లు పెరగడంలో కృషిచేసిన సిబ్బందిని ఆయన అభినందించారు అడ్మిషన్లు పెరగడానికి గల కారణాలను ఆయన తెలియజేస్తూ పబ్లిక్ పరీక్షల్లో 80% పైగా ఉత్తీర్ణత సాధించడం ప్రభుత్వం విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేయడం ఉచిత పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు అందజేయడం కళాశాల వాతావరణం కళాశాల ప్రతి విద్యార్థి పట్ల మెరుగైన శ్రద్ధ తీసుకోవడం తదితర మెరుగైన విద్యా బోధన కారణాలతో అడ్మిషన్ సంఖ్య పెరిగినట్లు ఆయన తెలియజేశారు అంతేకాకుండా ఈ సంవత్సరం పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులు కూడా ప్రభుత్వ జూనియర్ కళాశాల పట్ల ఆసక్తి చూపడం సంతోషంగా ఉందని ప్రిన్సిపాల్ తెలియజేశారు.

గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన

విశాలాంధ్ర-రాజవొమ్మంగి: రాజవొమ్మంగి జిల్లా పరిషత్ హైస్కూల్ లో ఎస్సై నరసింహమూర్తి ఆడపిల్లల కు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించారు, ఏదో వంకతో కొందరు అస్తమాను ఆడపిల్లలను తాకుతు ఉంటారని అటువంటి వారిగురించి వెంటనే మీ తల్లి తండ్రులకు తెలియజేయాలని లేని పక్షంలో పోలీసులకు తెలియజేయాలని కోరారు,స్కూల్ కి వచ్చే సమయంలో మార్గం మధ్యలో ఎవరైనా ఇబ్బంది పెట్టిన,మీతో అసభ్యంగా ప్రవర్తించిన వెంటనే తలకి తండ్రులకు తెలియజేయాలని,లేనిచో మీ ప్రాణాలమీదకు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో ఎస్సైతో వారి సిబ్బంది సిబ్బంది,ఉపాద్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

శిథిలావస్థకు చేరిన జీ సీ సీ డిపో స్థానం లో నూతన భవనం నిర్మించాలి

జీకే వీధి వైసిపి మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్

విశాలాంధ్ర-జీకే వీధి: శిథిలావస్థకు చేరిన జీసిసి డిపో స్థానంలో నూతన భవనాన్ని నిర్మించాలని మండల వైసిపి అధ్యక్షుడు కంకిపాటి గిరి ప్రసాద్ కోరారు. జర్రెల పంచాయతీ లో సుమారు 25 పైగా గ్రామాలు ఉన్నాయని, అన్నీ గ్రామాల ప్రజలు ఈ డిపో వద్దకే, కొన్ని గ్రామాలు పంచాయతీ కేంద్రం నుండి 15-20 కిలోమీటర్లు దూరం లో ఉన్నాయన్నారు.గతం వైసీపీ ప్రభుత్వం అధికారం లో ఉన్నప్పుడు ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చేయడం జరిగిందని కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చి ఎండియు ఆపరేటర్ల వ్యవస్థ, బియ్యం పంపిణీ వ్యవస్థ నిలిపి వేయడం తో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం జర్రెల పంచాయతీ కేంద్రం లో జి సి సి డిపో కొత్త భవనం మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో వైసీపీ మండల ఉపాధ్యక్షులు రీమల బాలకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు, మండల కార్యదర్శి పాతూను లక్ష్మణ్, మండల కార్య వర్గ సభ్యులు వంతల రాజారావు,మువ్వల చిన్నబ్బాయి మరియు జర్రెల పంచాయతీ వైసీపీ నాయకులు స్వామి నాధం,సింహ చలం, గోపాల్ కృష్ణ, రాజారావు, పాస్టర్ హనోక్, తదితరులు పాల్గొన్నారు. ..

మా భూములు మాకు అప్పజెప్పండి..

విశాలాంధ్ర-వీరఘట్టం : వీరఘట్ట మండలం నర్సిపురం,గ్రామానికి చెందిన అర్హులైన నిరుపేద కుటుంబాలకు 2008 -09 సంవత్సరంలో 150 యొక్క మంది అర్హులను గుర్తించి ఒక్కొక్కరికి ఎకరా భూమి చొప్పున పట్టాలు ఇవ్వడం జరిగిందని నేటి వరకు భూములు అప్పజెప్పలేదని అవి ఎక్కడ ఉన్నాయో తెలియదని సోమవారం వీరఘట్టం మండల తాసిల్దార్ వారికి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి కురంగి మన్మథరావు పాలకొండ నియోజకవర్గ బాధ్యులు బుడితి అప్పలనాయుడు తాసిల్దార్ వారితో మాట్లాడుతూ గతంలో పలుమార్లు విజ్ఞాపన పత్రాలు ఇవ్వడం జరిగిందని తక్షణమే పరిశీలన జరిపి అర్హులైన పేదలందరికీ భూమిని అప్పజెప్పాలని విజ్ఞప్తి చేశారు అందుకు స్పందించిన తాసిల్దార్ సర్వేయర్ పంపించి పట్టాలు ప్రాప్తికి సర్వే చేసి పంపిణీ చేస్తామని స్పష్టమైన హామీని ఇచ్చారు, వీరితోపాటు గవర్నమెంట్ అలివేలు దమయంతి రమేషు జి గౌరీ గోవిందరావు అచ్చన్నమ్మ శారద ఉన్నారు.

నేటికి వెలగవాడ రెగ్యులేటరీ వద్దకు చేరని సాగునీరు...

విశాలాంధ్ర-వీరఘట్టం: నారులు ముదిరిపోవటంతో చెరువుల్లో గుంటల్లోను ఇంజన్లతో అధిక పెట్టుబడులతో దమ్ము చేసి నాట్లు వేసుకుంటున్న రైతులు వరుణు దేవుడి కరుణించి వేసిన నాట్లు జీవం పోసుకుంటాయని ఎదురు చూస్తున్న రైతులు, చోద్యం చూస్తున్న జలవనరుల శాఖ తీరుపై తీవ్రస్థాయిలో అభ్యుదయ రైతు ఖండాపు ప్రసాదరావు మండిపడ్డారు సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 16న ఎంతో అట్టహాసంగా తోటపల్లి ప్రాజెక్టు వద్ద సాగునీరు విడిచిపెడుతున్నామని, జలవనరుల శాఖ పాలకొండ నుంచి వెళ్లిన రైతులు అధికారులను పొగిడారు.ఆగస్టు నెల ప్రారంభం కావస్తున్న నేటికి వెలగవాడ రెగ్యులేటరీ వద్దకు చేరని సాగునీరు.ఇటీవల వరుణుడు కరుణించడంతో రైతులు ఇంజన్లు పెట్టి సాగుకి ఉపక్రమించారు.ఎకరా దమ్ము చే యడానికి నీటి ఇంజన్‌కు 3 వేలు,దమ్ము చేయడానికి 4 వేలు,గట్టుపనికి 15 వందలు, నారు తీయడానికి 3,500, నాట్లు వేయడానికి 3,700, వారి ఖర్చుకు 200 మొత్తం ఒక ఎకరాకు 15 వేలు నాట్లు వేయడానికి సరిపోయింది. నాట్లు వేయడానికి నారు వేయడానికి ఇక్కడ వ్యవసాయ కార్మికులు లేక కొత్తూరు మండలం గూనబద్ర మరియు ఇతర గ్రామాల నుంచి 30 కి లో మీటర్లపై కూలీలు వచ్చి నాట్లు వేస్తున్నారు.అదే సకాలంలో సాగునీరందిస్తే సగానికి పైగా పెట్టుబడులు తగ్గేవి అని ఆందోళన వ్యక్తం చేశారు.తోటపల్లి వద్ద జరిగిన సమావేశంలో పాలకొండ నుంచి వెళ్లి వారిని పొగిడిన రైతులు,షట్టర్లు వేయమని,లస్కర్ల వ్యవస్థను ప్రవేశపెట్టాలని దర్నా చేసి, సబ్ కలెక్టర్,జలనరుల శాఖ తో పై అంశాలను అమలు చేయమన్న రైతులు నేడు ఎందుకు మౌనం వహించారు.వారిని పొగడమే వీరి ఆశయమా,పాలకొండకు సాగునీరందలేదని ఎందుకు మౌనం వహించారు.వీరు రైతులైతే జలవనరుల శాఖపై ఎందుకు ఒత్తిడి చేయలేదు. రైతులను 4 వర్గాలుగా విభజింపవచ్చా.రాజకీయ రైతు ఎన్నికల్లో నేను రైతు బిడ్డనే,నేను వ్యవసాయం చేస్తున్నాను.అని ప్రచారం చేస్తున్నారు.అవును వారు రైతులే వారికి భూములున్నాయి.కానీ వ్యవసాయం చేయరు.ఆ భూమిని కౌలుకు తనఖాకు ఇచ్చి,తిరుగుతారు. భూస్వామి రైతు ఇతను పొలంలో కూలీలను పెట్టిగట్టుమీద గొడుగు వేసి నిలబడి వ్యవసాయం చేయిస్తాడు.అసలైన రైతు వ్యవసాయ కూలీలతో తాను కూడా వారితోపని చేస్తూ వ్యవసాయం చేస్తాడు.

సొంతంగా వ్యవసాయం చేసిన వాడికి ఒక గంట తీరుబడి ఉండదు.నాట్లు వేసి,ఎరువులు వేసి కొతకోసి,పంట మిల్లుకు తోలినంత వరకు టెన్షన్, టెన్షన్‌గా ఫీల్ అవుతాడు. వీరిలో అసలైన రైతు ఎవరో ప్రజలే నిర్ణయించాలి. పెట్టుబడులు పెరుగుతున్నాయి.ఎరువుల కొరతతో పాటుఎరువుల ధరలు 30 శాతం నుంచి 50 శాతం వరకు పెరిగాయి. రైతులకు మౌళిక సౌకర్యం కల్పించడంలో పాలకులు విఫలమవుతున్నారు. నేడు మన కూటమి ప్రభుత్వం సూపరిపాలన గురించి గ్రామ గ్రామాలు ప్రచారం చేస్తున్నారు. ఆ పాలన గూర్చి ప్రజలు చెప్పుకున్నప్పుడే నిజమైన సువరిపాలన అని భావించవచ్చు అంతర్గరిత ఆరోపరణలను విడనాడి ఐక్యతతో పాలన చేపట్టిన నాడే సువరిపాలన సఫలమవుతుంది ఎప్పటికైనా ప్రజాప్రతినిధులు జలవనుల శాఖ అధికారులు దృష్టి పెట్టి సాగునీరు పంట పొలాలకు శరీర నాడే రైతుకు సంతోషమని అన్నారు.

వర్షాలకు దెబ్బతిన్న గ్రామాలు సందర్శించిన టిడిపి అధ్యక్షులు కొండలరావు

విశాలాంధ్ర-జికె వీధి: జికె వీధి మండలం జర్రీల పంచాయితీ పరిధి జె రాళ్లగడ్డ,జె కొత్తూరు గ్రామాలు ను తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పొత్తూరు కొండలరావు సోమవారం సందర్శించారు. గూడెం కొత్తవీధి మండలం లో ఇటీవల కాలంలో కూర్చిన భారీ వర్షలకు జె. రాళ్లగెడ్డ గ్రామానికి చెందిన లోత లక్ష్మణరావు ఇల్లు ధ్వంసం మైన సందర్భంగా. లోత లక్ష్మణరావు ఇంటిని సోమవారం సందర్శించి పరిశీలించడం జరిగింది. జరిగింది. అలాగే వరదలకు కొట్టుకుపోయిన జర్రీల కోత్తురు వంతెనను పరిశీలించడం జరిగింది. జర్రెల కొత్తూరు ప్రజలు వంతెన లేక చాల ఇబ్బంది పరిస్థితి ఎదుర్కొంటున్నారని, దీనిని ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమమునకు వీఆర్వో వెంకటేశ్వర్లు. సాగిన అనిల్ కుమార్. లువ్వాబు మాత్స్య రాజు. ముర్ల భూపతి. చిలకల రవి. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన 50 కుటుంబాలు

విశాలాంధ్ర-పాచిపెంట: మండలంలో గల మోదుగ పంచాయతీకి చెందిన 50 గిరిజన కుటుంబాలు సోమవారం రాష్ట్ర శ్రీ శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి వారికి కండువాలు కప్పి పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించారు కూటమి ప్రభుత్వం పనితీరు సంక్షేమ పథకాలు అమలు వంటివి చూసి ఆకర్షితులై చాలామంది తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.

చెరువుల్లో యాంటీ లార్వా పిచికారి

విశాలాంధ్ర-సీతంపేట: మండలంలో దోమల పిల్లలను చంపే కార్యక్రమంను పనసగూడ గ్రామం హద్ద బంగి పంచాయతీలో ఐటిడిఏ పిఓ సి యశ్వంత్ కుమార్ రెడ్డి పర్యవేక్షిం చారు. ఈ కార్యక్రమం గురించి పూర్తిగా అడిగి తెలుసుకున్నారు. దోమల నివారణ ద్వారా వ్యాధులను అరికట్టవచ్చునని తెలిపారు. ఈ యాంటీ లార్వా పిచికారి నిమిత్తం రెండు బ్యాటరీ స్ప్రేయర్లను మంజూరు చేయించడం జరిగింది అన్నారు. ఈ దోమలు నివారణ ఆపరేషన్ లో డ్రెఫ్రూ బెంజిరాన్ అనే రసాయనాన్ని వాడటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీవీ సత్యనారాయణ డిఎంఓ, శ్రీకాకుళం శ్రీకాంత్ మలేరియా కన్సల్టెంట్, మోహన్ రావు, ఝాన్సీ మలేరియా టెక్నికల్ సూపర్వైజర్, పంచాయతీ సెక్రటేరియట్ మరియు ఏఎన్ఎం హెల్త్ అసిస్టెంట్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

డిగ్రీ విద్యార్థులకు త్వరగా అడ్మిషన్ లు జరపాలి

పార్వతీపురం-పాలకొండ: గుమ్మలక్ష్మీపురం మండలలో పీజీ సెంటర్ ఏర్పాటు చేయాలి. ఎస్ఎఫ్ఐ. విశాలాంధ్ర -సీతంపేట: మండల కేంద్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని సుమారు గా 50 మంది విద్యార్థులు ర్యాలీగా వెళ్లి మానవహారం చేశారు. ఈ సందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు/కార్యదర్శి బి. అనిల్, టి.అఖిల్ మాట్లాడుతూ ఈనెల 28 నుంచి 29 వరకు మండలాల్లో ధర్నాలు, ఆగస్టు 1నుంచి 4 తేదీ వరకు కలెక్టరేట్ వద్ద దీక్షలు ఆగస్టు 5 న చలో కలెక్టరేట్ పిలుపునివ్వడం జరిగింది, అలాగే విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని ఏదైతే పెండింగ్ లో ఉన్న 6400 కోట్లు ఫీజ్ రీయంబాస్మెంట్ బకాయిలను విడుదల చేయాలని, అలాగే డిగ్రీలో మేజర్ మైనర్ ఆన్సర్ విధానాన్ని రద్దు చేయాలని, ఇంటర్ విద్యార్థులకు రిజల్ట్ వచ్చి నాలుగు నెలలు అవుతున్న ఇప్పటివరకు కూడా డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభించకపోవడం అన్యాయమని వెంటనే డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. పార్వతీ పురం మన్యం జిల్లాలో యూని వర్సిటీ ఏర్పాటు చేయాలని, పాఠశాలల్లో ఖాళీగా ఉన్న టీచర్స్, యానం పోస్టులను భర్తీ చేయాలని ఖాళీగా ఉన్న సంక్షేమ హాస్టల్లో వార్డెన్లను మరియు వర్కర్లను వెంటనే నియమించాలి, ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు 3000 కి పెంచాలి. బకాయిలను వెంటనే విడుదల చేయాలి అలాగే తల్లికి వందనం, పూర్తి ఫీజు రీయంబర్స్మెంట్ అమలుపై స్పష్టత ఇవ్వాలి ఎస్సీ, బీసీ,పోస్టుమెట్రిక్ హాస్టల్లకు సొంత భవనాలు, గిరిజన పోస్ట్ మెట్రిక్ హాస్టల్లో అదనపు భవనాల నిర్మించాలని ఈ ధర్నాలో విద్యార్థులందరూ పాల్గొని జయప్రదం చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రాజేష్, అఖి, సుమంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇన్చార్జి ఎంపీడీవో గా నాగభూషణ రావు

విశాలాంధ్ర-కురుపాం: కురుపాం ఎంపీడీవో జె ఉమామహేశ్వరి శిక్షణ కు వెళ్ళడం తో ఇన్చార్జి భాధ్యతను ఎ ఓ బివి నాగభూషణ రావు కు అప్పగించారు. సోమవారం ఆయన ఎఫ్ ఎ సి భాధ్యతను స్వీకరించారు. ..

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించిన ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి

విశాలాంధ-పార్వతీపురం: మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి సోమవారం) జిల్లా పోలీస్ కార్యాలయంలోప్రజా సమస్యల పరిష్కార వేదికకార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి ఎనిమిది మంది ఫిర్యాదుదారులు రాగా, వారినుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని,తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపవలెనని అధికారులను ఆదేశించారు. కార్యక్రమం లో ఎస్పీతో పాటు డిసిఆర్బీ ఎస్సై ఫ్రక్రుద్దిన్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాసమస్యలు పరిష్కారానికి ప్రజాదర్బార్

ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర

విశాలాంధ్ర-పార్వతీపురం: ప్రజలు విన్నవించుకున్న ప్రతిసమస్యను పరిష్కరించడానికి ప్రజాదర్బార్ నిర్వహించడం జరుగుతుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. సోమవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజలు అందించిన వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాలను ఆయన స్వీకరించారు. సీతానగరం, బలిజిపేట, పార్వతీపురం మండలాలతో పాటు పార్వతీపురం మున్సిపాలిటీకి చెందిన పలువురు ప్రజలు ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, హౌసింగ్ రుణాలు, తాగునీరు కొళాయిలు, సీఎం రిలీఫ్ ఫండ్ తదితర సమస్యలపై వినతులు అందించారు. అలాగే సీతానగరం మండలం లచ్చయ్యపేట ఎన్సిఎస్ షుగర్ ఫ్యాక్టరీలో సామాగ్రిపోతుందని, ఈసామాగ్రికి భద్రత కల్పించాలని ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికులు కోరారు. దీనిపై సీతానగరం ఎస్ఐకు ఫోన్ చేసి కేసు నమోదు చేయాలని కోరారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనునిత్యం ప్రజలకు తానుఅందుబాటులో ఉంటానని,ప్రతిసమస్యను సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదివాసీ దినోత్సవానికి ఏర్పాట్లు చేసుకోవాలి

కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

విశాలాంధ్ర-పార్వతీపురం : ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించాలని, అందుకు అవసరమైన ఏర్పాట్లను ముందుగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం క్యాంపు కార్యాలయం నుంచి ప్రపంచ ఆదివాసీ దినోత్సవ నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా, ఐటీడీఏ స్థాయిలో ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించుకునేలా ఏర్పాట్లు చేసుకోవాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు. వేడుకల నిర్వహణకు అనువైన ప్రదేశాలను ముందుగా గుర్తించాలని, గిరిజన సంస్కృతి ప్రతిబింభించేలా వేడుకలు జరగాలని పేర్కొన్నారు. సజావుగా వేడుకలు జరిగేందుకు నిర్వహణ కమిటీలను నియమించుకోవాలని, ఆదివాసీల సాంస్కృతిక, విలువిద్యను ప్రదర్శించేలా ఏర్పాట్లుచేయాలని అన్నారు. అలాగే గిరిజన సంప్రదాయ వస్తువులు, పనిముట్లు, ఇతర సామాగ్రిని ప్రదర్శించేలా ఒక మ్యూజియం,గిరిజన సంప్రదాయ దుస్తులతో ఫోటోలు తీసుకునేలా సెల్ఫీ పాయింట్ ను ఏర్పాటుచేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ద్వారా గిరిజన లబ్ధిదారులకు భూపట్టాలు, ఉపకరణాలు, చెక్కులు వంటివి పంపిణీ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గత వేడుకల్లో జరిగిన లోటుపాట్లను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, సమన్వయంతో వేడుకలను విజయవంతం చేయడానికి ముందస్తు చర్యలు చేపట్టాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈసమావేశంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారులు అశుతోష్ శ్రీవాస్తవ, సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సహాయ ప్రాజెక్టు అధికారి ఎ.మురళీధర్, డిఆర్డిఏ, డ్వామా పీడీలుఎం.సుధా రాణి, కె.రామచంద్రరావు, జిల్లా అటవీ శాఖాధికారి జి.ఎ.పి.ప్రసూన, జిల్లా వికలాంగుల సంక్షేమ అధికారి డి.సత్య నారాయణ, గిరిజన సంక్షేమ శాఖ ఇంజినీరింగ్ అధికారి ఎ.మణిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మరిపివలసలో సుపరిపాలన కార్యక్రమం

విశాలాంధ్ర-సీతానగరం: ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆదేశాలమేరకు మరిపివలస, చిన్నారాయుడిపేట, సూరమ్మపేటగ్రామంలో యూనిట్ ఇంచార్జి కె ఎస్ ఆర్, కో ఇంచార్జి బూరాడ చిరంజీవి, టీడీపీ నేతలు బొంగు సురేష్, జక్కు పకీరునాయుడు, తాన్న సత్యనారాయణలు,మర్రాపు సత్యనారాయణ, యోగేశ్వరరావు, బోగెల గుప్తాదిత్య పట్నాయక్, బొంగు సూర్యనారాయణ, ఎం దుర్గారావు, బూరి రామినాయుడు,అనంతరావు, చిటికెల వెంకటరమణ, దుర్గారావు, రామినాయుడు,తదితరులు దగ్గరుండి సుపరిపాలన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. గత ఏడాది కాలంలో తెలుగుదేశం పార్టీ చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను వివరించారు. బూర్జలో కల్యాణ బలరాం ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. సీతానగరంలో క్లస్టర్ ఇంచార్జ్, మాజీ సర్పంచ్ బుడితి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇదిలా ఉండగా నేడు మంగళ వారం ఎమ్మెల్యే విజయ్ చంద్ర చేతుల మీదుగా ఐదు సైకిళ్లను మరిపివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఐదుగురు విద్యార్థులకు అందజేయడం జరుగుతుందని నాయకులు తెలిపారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

తాజంగి పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ భవాని

విశాలాంధ్ర-చింతపల్లి : సీజనల్ వ్యాధులతో పాటు క్షయ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాజంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ భవాని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తాజంగి గ్రామంలో కే జి బి వి పాఠశాలలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఆ వైద్య శిబిరానికి హాజరైన ఆమె వివిధ రుగ్మతలతో బాధపడుతున్న విద్యార్థులకు, శిబిరానికి వచ్చిన రోగులకు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధులతో పాటు దగ్గు , జ్వరం ఆకలి మందగించటం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉన్నట్లయితే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సంప్రదించాలని సూచించారు. అదే క్రమంలో ప్రస్తుతం అడపాదడపా కురుస్తున్న వర్షాల కారణంగా మన్య ప్రాంతంలో త్రాగునీరు కలుషితం అయ్యే అవకాశాలున్నందున ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని, వేడివేడి పదార్థాలను మాత్రమే భుజించాలన్నారు. ఈ వైద్య శిబిరంలో దగ్గు, జలుబు, జ్వరం తదితర రుగ్మతలతో పాటు క్షయ లక్షణాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎం పి హెచ్ ఈ ఓ.స్వామి, టీ బీ యూనిట్ సూపర్వైజర్ సి. హెచ్., ప్రసాద్ ,హెల్త్ సూపర్వైజర్ పడాల్ రాజేష్, కృష్ణవేణి, సిహెచ్ ప్రసాద్, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్త లు పాల్గొన్నారు.

మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ వెంకటరమణ

విశాలాంధ్ర -చింతపల్లి,: మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో గ్రామాల్లో అనుమానిత వ్యక్తులుఎవరు సంచరిస్తున్నా తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్.ఐ. ఎం. వెంకటరమణ అన్నారు. సోమవారం గ్రామస్థులతో సమావేశమైన ఆయన వివిధ భద్రతా అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో గ్రామాలలో అపరిచిత వ్యక్తులు సంచరించే అవకాశాలు ఉన్నాయని, అనుమానాస్పదంగా ఎవరు కనిపించినా వెంటనే పోలీస్ లకు సమాచారమివ్వాలన్నారు. గ్రామస్తుల సహకారం వల్లే శాంతిభద్రతలు మెరుగవుతాయన్నారు. ఏజెన్సీ లో విస్తారంగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. రహదారులపై వాహనాలను వేగ నియంత్రణతో నడపాలన్నారు. వాహనదారులు విధిగా హెల్మెట్ లు ధరించాలని సూచించారు.ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు దృష్టిలో అనంతగిరి టీడీపీ మండల కమిటీ ఎన్నికలపై ఫిర్యాదు

విశాలాంధ్ర -అనంతగిరి: మండలం తెలుగు దేశం పార్టీ మండల కమిటీ ఎన్నిక గూర్చి ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గాజువాక నియోజకవర్గ శాసనసభ్యులు పల్లా. శ్రీనివారావు కు అనంతగిరి తెలుగుదేశం పార్టీ పిర్యాదు చేశారు. మండలం లో ఉన్న 24గ్రామ పంచాయతీలకు గ్రామ కమిటీ అధ్యక్షులు, ప్రధానకార్యదర్శి లను మండల పరిశీలకులు డప్పాడి.వెంకటరమణ నియోజకవర్గం పరిశీలకులు శివరామకృష్ణ ఎన్నికలు పూర్తి చేసి ఉన్నారు. ఇది ఇలా ఉండగా మండల అధ్యక్షులను ప్రధానకార్యదర్శిలను గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రధానకార్యదర్శి లు ఎన్నిక జరిగాల్సి ఉండగా తేది 24-7-2025 గురువారం నాడు ఎన్నిక తేదీ నియోజకవర్గం పరిశీలకులు ప్రకటించి ఇరు వర్గాలతో ఎన్నిక జరిపించాల్సి ఉండగా ఒకే వర్గానికి కొమ్ము కాస్తూ ఒక వర్గం తో మాట్లాడి ఏకపక్షం నిర్ణయంతో వెన్నుదిరిగి వెళ్లిపోయారు ఒక వర్గమైన గాలి నరసింహామూర్తి కు (26)మంది అధ్యక్ష, కార్యదర్సులు మద్దతు ఉండగా రెండొవ వర్గమైన సోవేరి సుబ్బారావు కు (22)మంది మద్దతు దారులు కూడా గట్టుకున్నారు దీనిపై తక్షణమే మండల అధ్యక్ష,ఉపాధ్యక్షులుఎన్నిక నిర్వహించి న్యాయం చేయగలరని అనంతగిరి మండలం కమిటీ రాష్ట్ర పార్టీ అధ్యక్షులకు వల్లా.శ్రీనివారావు కు పిర్యాదు చేయడం జరిగింది దీనిపై స్పందించిన రాష్ట్ర పార్టీ అధ్యక్షులు వల్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏక పక్ష నిర్ణయం సరికాదని దీనివలన పార్టీకి నష్టం వాటిలుతుందని అన్నారు పార్లమెంట్ అధ్యక్షులు పార్లమెంట్ పరిశీలకులతో మాట్లాడి ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు ఈ కార్యక్రమం లో మండలం అధ్యక్షులు అంటిపర్తి.బుజ్జిబాబు, ప్రధానకార్యదర్శి టీ.అనందరావు, ఉపాధ్యక్షులు సమారెడ్డి దొన్ను, పార్లమెంట్ కార్యదర్శి నెగాలి సుందరావు, సీనియర్ నాయకులు మోన్య.జోగులు, బిడ్డ లక్ష్మణ్, గాలి.నరేంద్ర పెరుమల.నిర్మల వంచాలి.సన్నిబాబు దుంబారి శ్యామ్,నరజి దయనిది, గురుమూర్తి,సాంబే లచ్చన్న,గ్రామ కమిటీ అధ్యక్షులు, ప్రధానకారదర్సులు పాల్గొన్నారు,

పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను గుర్తించండి

విశాలాంధ్ర-ఎటపాక: పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను గుర్తించాలని టీడీపీ సీనియర్ నాయకులు పురేటి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం ఎటపాక మండలం లోని సీతాపురంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ముందుగా రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ ఎన్నికైన మన రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి మిర్యాల శిరీష దేవి పార్టీ కార్యకర్తలు ఆమెకు అభినందనలు తెలిపారు. అనంతరంవారు మాట్లాడుతూ పార్టీ పుట్టినప్పటినుండి టీడీపీ పార్టీ లో కొనసాగుతూ పార్టీ జెండా మోస్తున్న కార్యకర్తల్ని ఎమ్మెల్యే గుర్తించాలన్నారు. ఎమ్మెల్యే గా గెలిచి ఏడాది పూర్తయిన తరువాత ముంపు మండలాల్లో పర్యటన చేపట్టారని, వారు ఎప్పటి నుండో టీడీపీ నీ నమ్ముకొని పార్టీ కోసం పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ ల నాయకులు వద్దకు ఎమ్మెల్యే రాకపోవడం తో వారు ఆవేదనకు చెందుతున్నామన్నారు. స్థానిక ఎమ్మెల్యే సీనియర్ నాయకులను గుర్తించి వారికి ఉన్నతి మర్యాద ఇవ్వగలరని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సర్పంచ్ మోసం రాజులు, పూసం రాఘవయ్య, అప్క రాంబాబు, రత్నాకం పాల్గొన్నారు.

ఎరువులు అధికి ధరలకు అమ్మితే కఠిన చర్యలు

విశాలాంధ్ర-కురుపాం: అధిక ధరలు కు ఎరువులు అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ కె. జయ అన్నారు. సోమవారం కురుపాం లోగల ఎరువుల దుకాణాలను అకస్మికంగా సందర్శించి నిల్వ ఉన్న ఎరువులను రికార్డులను క్షుణంగా పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు సమాచారం మేరకు కలెక్టర్ ఆదేశాలు తో ఎరువులు దుకాణాలను సందర్శించి పరిశీలించడం జరిగిందని ఎరువులు ఉండి లేవని చెప్పి రైతులకు మోసగించి అధిక ధరలకు అమ్మితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో ఏవో కె. నాగేశ్వరరావు, తహిసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

యస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు వితరణ

విశాలాంధ్ర-కురుపాం: యస్ సొసైటీ కార్యదర్శి షేక్ గౌస్ సోమవారం మండలం లోని గుజ్జు పాడు పాఠశాల లో విద్యార్థులు కు పుస్తకాలు, పెన్నులు వితరణ గా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల చదువుకు ఎంతో కొంత తనవంతుగా చేయూతను అందజేయాలనే లక్ష్యంతో 55 మంది విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేయడం జరిగిందని ఇంక రానున్న రోజుల్లో కూడా వారి విద్య అభివృద్ధి మెరుగుకు కావలసిన చర్యలను చేపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.